నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

శనివారం 19 ఆగస్టు 2023 | 1

లయన్స్ క్లబ్ హనుమకొండ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

శుక్రవారం రోజున లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని హన్మకొండ చౌరస్తా సిపిరెడ్డి కాంప్లెక్స్‌లో రెడిన్ ల్యాబ్స్ నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమంలో లయన్ లింగమూర్తి హనుమకొండ పోలీస్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ లయన్ కె సుభాష్, లయన్ ఆర్ రమణారెడ్డి ప్రెసిడెంట్ లయన్ సయ్యద్ సర్ఫరాజుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ లయన్ సయ్యద్ సర్ఫరాజుద్దీన్ మాట్లాడుతూ ఇంకొకరి ప్రాణదానం కోసం రక్తదానం చేయడం గొప్ప విషయమన్నారు. హనుమకొండ పోలీస్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ తల సేమియా వ్యాధిగ్రస్తుల కొరకు రక్తదానం నిర్వహించడం చాలా గొప్ప అభినందనీయ విషయమని స్వచ్ఛందంగా రక్తదానం చేసిన వారిని ఇన్స్పెక్టర్ అభినందించారు.

రేవంత్ రెడ్డి తక్షణమే క్షమాపణలు చెప్పాలి



నవతెలంగాణ-ఆత్మకూర్

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వెంటనే బేషరతుగా మాదిగ జాతికి క్షమాపణలు చెప్పాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎస్సీల వర్గీకరణ చట్టబద్ధత కోసం 29 సంవత్సరాలుగా నిజాయితీగా ఉద్యమం చేస్తున్న మహా నాయకుడు మందకష్ణ మాదిగపై పూటకో పార్టీ మారే రేవంత్ రెడ్డి అనుషిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు.మందకష్ణ మాదిగ వ్యక్తి కాదని, బహుజన శక్తి అని చులకనగా మాట్లాడిన ఎంతటి వారినైనా తరిమి కొడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పరికి నవీన్, మాదాసి అనిల్,పెరుమాండ్ల నాగన్న, రమేష్,పవన్,రాజేందర్ పాల్గొన్నారు.

ప్రజారంజక పాలనలో నాడు ఎన్టీఆర్ నేడు కేసీఆర్

కాంగ్రెస్ బిజెపి నాయకులవి మూర్ఖత్వపు మాటలు
పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-భీమదేవరపల్లి

ప్రజా రంజక పాలనలో ఆనాడు ఎన్టీ రామారావు నేటి పాలనలో కెసిఆర్ ఒకే విధంగా పరిపాలన కొనసాగుతుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రజా గ్రంధాలయం ఎదుట మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాల ఆవిష్కరణ శుక్రవారం జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల విషయంలో అన్యాయం చేస్తే నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టులు కట్టించి తెలంగాణను సస్యశ్యామలం ప్రభుత్వ అభివద్ధిని చూసి జీర్ణించుకోలేక కాంగ్రెస్ బిజెపి నాయకులు మూర?త్వపు మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు ఛత్తీస్గడ్ కర్ణాటక లలో తెలంగాణ లో అమలవుతున్న సంక్షేమ పథకాలు లేవన్నారు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ 14 వేల చెరువులు కుంటలు మిషన్ కాకతీయ ద్వారా ప్రభుత్వం అభివద్ధి చేసిందన్నారు మాజీ మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ విద్యతోనే దేశం అభివద్ధి చెందుతుందని భావించిన గొప్ప నేతలు మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలేలు ఆనాడు భావించారని అన్నారు హుస్నాబాద్ ఎమ్మెల్యే



సతీష్ కుమార్ మాట్లాడుతూ భీమదేవరపల్లి మండలంలో భీమ్ భవన్ కోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ కరీంనగర్లో సుడా చైర్మన్ జీవీ కష్ణారావు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జడ్పిటిసి వంగ రవి మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు డేగల సారయ్య కార్యదర్శి డాక్టర్ ఎదులాపురం తిరుపతి నాయకులు రేణిగుంట్ల బిక్షపతి చెప్పియాల ప్రభాకర్ మార్పాటి మహేందర్ రెడ్డి చెప్పియాల ప్రకాష్ కండే సుధాకర్ మాట్ల వెంకటస్వామి పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా ఎర్రజెండా

సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

నవతెలంగాణ-హన్మకొండ

ఇటీవల కురిసిన వర్షాలకు ఇబ్బందులకు గురైన వరద బాధితులకు సీపీఎం అండగా ఉంటుందని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ భరోసా ఇచ్చారు. శుక్రవారం హన్మకొండ సౌత్ మండల కమిటీ ఆఫీస్, ఎమ్ ఆర్ కా. మేకల రఘుపతి స్మారక భవనం, మహాత్మ జ్యోతిరావు పూలేనగర్‌లో కుటుంబానికి 25 కి. బియ్యం, నిత్యావసర సరుకులకు మండల కార్యదర్శి మంద సంపత్ అధ్యక్షతన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వరదల కారణంగా గుడిసెలు పూర్తిగా దెబ్బతిన్నాయని, అందువల్ల 200 కుటుంబాల వారికి వెంటనే పక్కా గృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం నుంచి ఎలాంటి వరద సహాయం అందలేదని ప్రశ్నించారు. బాధితులు అధైర్య పడవద్దని, ఎర్రజెండా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం మంద సంపత్ గారు మాట్లాడుతూ కోట చెరువు, బంధం చెరువు, 964 భూపోరాటల్లో సుమారు 18 నెలలు గా నిరుపేద ప్రజలు నీడ ఏర్పర్చుకొని జీవనం కొనగిస్తున్నారన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు 200 కుటుంబాలు ఆశ్రమం కోల్పోయి రోడ్డున పడ్డాయన్నారు. వారికి



ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అందాలేదన్నారు. సీపీఎం హన్మకొండ సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు అండగా ఉంటూ, భోజనవసతి, బెడ్ షీట్స్ పంపిణీ, అలాగే బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, మిశ్రీన్, మండల కమిటీ సభ్యులు అలకుంట్ల యకయ్య, దూడపాక రాజేందర్, కిషోర్, కుమరస్వామి, వెంకటేశ్వర్లు, పల్లకొండ శ్రీకాంత్, రమేష్, రాజు,సంపత్ పాల్గొన్నారు.



60 ఏళ్లు దాటిన రైతులకు పెన్షన్ ఇవ్వాలి

ఏఐకేఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి
ముగిసిన రైతు సంఘం రాష్ట్ర సదస్సు

నవతెలంగాణ-కాశిబుగ్గ

జై జవాన్ జై కిసాన్ అని నినాదించే మన దేశంలో అమరులైన / రిటైర్డ్ అయినా జవాన్ ల కుటుంబాలను గౌరవించిన మాదిరిగానే 60ఏండ్లు దాటిన రైతులకు నెలకు పదివేల పెన్షన్ ఇచ్చి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి గౌరవించవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు మార్రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలోని సాయి కన్వెన్షన్ హాల్లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మూర్తల చంద్రావు అధ్యక్షతన జరుగుతున్న రాష్ట్ర సదస్సుశుక్రవారంతో ముగిస్తాయి. ఈ సదస్సులో పలు తీర్మానాలను చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. 60 ఏళ్ల దాటిన రైతులకు, కౌలు రైతులకు నెలకు 10,000 పెన్షన్ ఇవ్వాలని రైతులు పండించిన పంటలకు సి టూ ప్లస్ 50% ధరలతో గిట్టుబాటు ధర చెల్లింపు చట్టం చేసి అమలు జరపాలని, రైతు రుణ ఉపశమన చట్టం చేసి రైతుల అన్ని రకాల అప్పులు మాఫీ చేసి వడ్డీ లేని రుణం అందించాలని, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు సబ్సిడి లిచ్చి ప్రోత్సహించాలని, రైతుల ధాన్యం నుండి తీసే బాయిల్డ్ బియ్యాన్ని ఎఫ్సిఐ ద్వారా తీసుకోవాలని ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని, రైతులు పండించే పసుపు పంటకు రూ. 15వేలు, మిర్చికి రూ.30వేలు మద్దతు ధర ఇవ్వాలని, చిన్న, సన్న కారు రైతు కుటుంబాలకు ప్రభుత్వ, ప్రైవేటులో విద్య వైద్యం ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ కల్పించాలని, ఎమ్మెల్సీ ఎన్నికలలో రైతులు, సాగుదారులకు ఓటు హక్కు ఇచ్చి గౌరవించాలని, తెలంగాణలో సమగ్ర వ్యవసాయ విధానాన్ని రూపొందించి అమలు చేయాలని కౌలు, పోడు రైతులను రైతులుగా గుర్తించి అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు తెలంగాణ రైతు సంఘం నాయకులు భాషిపాక రమేష్, గోనె కుమారస్వామి, విద్యార్థి సంఘం నాయకుడు తిరుపతి పైతీర్మానాలు ప్రవేశపెట్టగా సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది. కార్యక్రమంలో ఏఐకేఎఫ్ జాతీయ అధ్యక్షుడు ప్రేమ్ సింగ్ బంగు,కేంద్ర నాయకుడు సంగతి సాంబయ్య, తెలంగాణ రైతు సంఘం నాయకులు బాల్నెకూరి నరసయ్య, నాగుర్ల శంకర్ రావు, ఆనందరావు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో మహిళా సంక్షేమానికి పెద్దపీట

రాష్ట్రంలోని ప్రతి గడపకు కేసీఆర్ అభివద్ధి ఫలాలు
కాంగ్రెస్, బీజేపీ లను ప్రజలు నమ్మరు
రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర

తెలంగాణలో మహిళా సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని పోచంపల్లి, కాన్వాయిగూడెం గ్రామాల్లో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని సందర్శించి, కల్యాణ లక్ష్మి చెక్కులు, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు పరిస్థితులు ఎట్లా ఉండెనో, ఇపుడు ఎట్లా ఉన్నాయో ప్రజలు బేరీజు వేసుకోవాలని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని వివరించారు. తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం అన్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకులు ఇచ్చే హామీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివద్ధి పనులు కొనసాగాలంటే మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ కు మద్దతు నిలవాలని కోరారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల తల్లిదండ్రులకు కల్యాణ లక్ష్మి పథకం ఎంతో భరోసాను కల్పిస్తుందన్నారు. ఆడబిడ్డల వివాహం కోసం రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల సహాయం చేయడం గొప్ప విషయం అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివద్ధిని సాధించాలన్నారు. వారికి స్వయం ఉపాధి కల్పించడం ద్వారా సమాజం అభివద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కోసం పాలకుర్తి నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. మహిళలకు శిక్షణతో పాటుగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు.

బహుజన వీరుడు సర్వాయి పాపన్న.....

మొగల్ పాలకుల ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్యస్థాపన చేసిన యోధుడిగా సర్వాయి పాపన్న చరిత్రలో నిలిచిపోతాడని మంత్రి అన్నారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో కాన్వాయిగూడెం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని మంత్రి ఎర్రబెల్లి ఆవిష్కరించారు. పాపన్న విగ్రహం ఏర్పాటు కోసం మంత్రి రూ. లక్ష విరాళం అందించారు. సామాన్యుడు ఆధునిక ఆయుధాలను సమకూర్చుకొని రాజ్యాధినేతలనే ఎదిరించిన గొప్ప వీరుడు సర్దార్ పాపన్న అని కొనియాడారు. దళిత,బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు సర్దార్ సర్వాయి పాపన్న అని, ఆయన



వీరత్వానికి గుర్తుగా లండన్ మ్యూజియంలో విగ్రహాన్ని పొందుపరిచారని అన్నారు. చాకలి ఐలమ్మ, సురవరం ప్రతాపరెడ్డి, పండుగ సాయన్న, కొండా లక్ష్మణ్ బాపూజీ వంటి మహనీయులు కులమతాలకతీతంగా ప్రజలందరి కోసం కషిచేసిన మహానుభావులని అన్నారు. పీడితుల కోసం పోరాడిన మహనీయులను తెలంగాణ ప్రభుత్వం ఘనంగా స్మరించుకుంటున్నదన్నారు. గౌడ కులస్తుల కోసం కేసీఆర్ ప్రభుత్వం ఎంతో కషి చేస్తుందని తెలిపారు. వారి కోసం వైన్ షాప్ నిర్వహణలో 15 శాతం రిజర్వేషన్ కల్పించారని తెలిపారు.

బీఆర్ఎస్ లోకి చేరికలు ....

మండలంలోని కోరిపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి మంత్రి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరగా ఆహ్వానించారు. పార్టీలో కొత్తగా చేరిన వారికి తగిన రీతిలో సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. వాళ్లంతా తమ గ్రామ అభివద్ధికి పాటుపడాలని మంత్రి సూచించారు. రాష్ట్రప్రభుత్వం కేసీఆర్, పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు ప్రకటించారు. మంత్రి ఎర్రబెల్లి గెలుపు కోసం కషి చేస్తామని వివరించారు.

కార్యక్రమంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సర్పంచ్ మద్దెల కరుణ ఆంజనేయులు, చింతల భాస్కర్, సుధగాని యాదలక్ష్మి మనోహర్, దాతలు జలగం సుధాకర్, బబ్బూరి శ్రీకాంత్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, కేతిరెడ్డి సోమనసింహారెడ్డి, పాలకుర్తి యాదగిరిరావు, బొమ్మెరబోయిన రాజు, గౌడ సంఘం మండల అధ్యక్షుడు అనపురం రవి గౌడ్, ఎంపీటీసీ సభ్యులు ఈరెంటి అనురాధ శ్రీనివాస్, బానోత్ సోమన్న, ఉపసర్పంచ్ తాండల చంద్రయ్య, వెంకటయ్య, మల్లయ్య, సమ్మయ్య, సోమయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



పేదల గుడిసెలు తొలగించడం హేయం

సీపీఎం జిల్లా కార్యదర్శి సిఎచ్.రంగయ్య

నవతెలంగాణ-మట్టెవాడ

ఇండ్లులేని నిరు పేదల వేసుకున్న గుడిసెలు కూల్చేయడం అమానుషం, హేయమైన చర్య అని ప్రతిఒక్కరూ ఈ చర్యని ఖండించా లని సీపీఎం వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు. శుక్రవారం 28వ డివిజన్ సాయినగర్ (బొంది వాగు)సమీపంలో గల ప్రభుత్వభూముల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలు వేసుకున్న గుడిసెలను బల్దియా అధికారులు తొలగించిన నేపథ్యంలో శుక్రవారం బొంది వాగు పరిసరాలను పరిశీలించి గుడిషవాసులు ధైర్యంగా ఉండాలని పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలలుగా ఇండ్లు లేని పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని,ప్రభుత్వం వారికి ఇండ్లు ఇండ్లస్థలాలు ఇవ్వాల్సిందిపోయి పోలీసులుతో దారుణంగా కూల్చివేయడం హేయమైన చర్య అని ఈ చర్యని ప్రజలు, ప్రజాతంత్ర వాదులు ప్రతిఒక్కరూ తీవ్రంగా ఖండించాలని ఆయన అన్నారు. పేదలు కిరాయిలు కట్టలేక గత మతం అవుతున్నారని ప్రభుత్వ స్థలాలను కబ్జాదారులు కబ్జాలు చేసే అధికారుల అండ దండలతో బహుళ అంతస్తులు నిర్మించుకొని ఉన్న ఆడ బాబుల జోలికి పోకుండా మున్సిపల్ అధికారులు కురిసే వాసులపై ప్రతాపం చూపెడుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం గుడిసె వాసులకు స్థలాలు ఇచ్చి డబుల్ బెడ్ రూములు కట్టించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సింగారాపు బాబు, జిల్లా కార్యద్శివర్గ సభ్యులు అరూరి కుమార్, జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరు రమేష్, వీరస్వామి, శివ ,అనిల్, విజయ్ కుమార్, జగదీష్, రేష్మ, తదితరులు పాల్గొన్నారు.



వైద్య సేవలు ప్రజలకు తెలియాలి : కలెక్టర్ కె శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వపరంగా నిరుపేదలకు అందించే వైద్య సేవలు ప్రజలకు తెలియాలని జిల్లా కలెక్టర్ శశాంక డాక్టర్లకు సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపేదలకు లభించే వైద్య సేవలు తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్పిటల్ కాంపౌండ్ పరిశీలిస్తూ హాస్పటల్ నిర్వహణ తీరును మెరుగుపరచాలన్నారు. ద్విచక్ర వాహనాలను ఆసుపత్రి వెనుక భాగంలో ఉన్న స్థలాన్ని ద్విచక్ర వాహనాల పార్కింగ్‌కు కేటాయించాలన్నారు. డాక్టర్లతో కలిసి ఆర్థోపెటిక్ వార్డును సందర్శించి పరిశీలించారు. చేపట్టబోయే మరమ్మతుల పనులకు ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు అనంతరం రోగులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సకల సౌకర్యాలు ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఆసుపత్రిలో పరిశుభ్రతను పరిశీలిస్తూ పద్ధతి పాటించాలన్నారు చిన్నచిన్న మరమత్తులను చేపట్టి రోగులకు సౌకర్యాలను మెరుగుపరచాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ బానోత్ వెంకట రాములు ఆర్ ఎం ఓ డాక్టర్ వైదేహి ఇతర డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



కుడా లేఔట్ లో నాణ్యత ఏది ?

హంగామా ఎక్కువ... నాణ్యతా తక్కువ...?
నాణ్యత లేని పనుల వలన లాభం ఎవ్వరికీ..?
ప్రభుత్వ నిబంధనలు సామాన్యులకేనా ?

నవతెలంగాణ-ధర్మసాగర్

మండలంలోని విలీన గ్రామమైన ఉనికి చర్ల గ్రామంలో కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ పరిధిలో ప్రభుత్వ భూమిని వేలం వేయడానికి ఈనెల 20న కుడా లేఅవుట్ పరిధిలోని దాదాపు 134 ఎకరాల భూమిలో మొదటి దశగా 59 ప్లాట్ల స్థలాలకు వేలం పాట జరగనుంది. ఈ నేపథ్యంలో నాసిరకం పనులతో వేలం పాటలు వేయడానికి ప్రజా ప్రతినిధుల అండదండలతో అధికారులు ఆగమేఘాల మీద పనులను నిర్వర్తించడం గమనార్హం. ఇది ముమ్మాటికి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గపు పని అని చెప్పకనే చెప్పవచ్చని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో ఈ పనికిరాని భూముల్లో దళితులకు ఎకరం చొప్పున ఇచ్చినట్లే ఇచ్చి తిరిగి తీసుకోవడం ఎంతవరకు సబబుఅని విశ్లేషకులు మండిపడుతున్నారు. అంతేకాక వారికి కేవలం 600 గజాలు ఇస్తామని పేరుతో భ్రమను కల్పిస్తూ ఏకంగా కుడా లేఔట్ లు చేయడం పాలకవర్గ పనితీరుకు నిదర్శనమన్నారు. అక్రమంగా ప్రభుత్వ భూములను అమ్ముతూ అరచేతిలో వైకుంఠం చూపెడుతున్నారని ప్రజలు బొంబేలెతుతున్నారు.

క్వాలిటీలేని రోడ్డు పనులు

నూతనంగా ఏర్పాటు చేస్తున్న రోడ్ లో ఏమాత్రం క్వాలిటీ లేదు అని వచ్చిన కష్టమర్లు గుసగుసలాడుతూ ప్రభుత్వ పనితీరులను అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్షాలవుతున్నారు.భూమి పైనే కంకర,డస్తుతో రోలింగ్ చేస్తూ చేతులు దులుపుకుంటున్న అధికారులు. ఇది ఎవరి స్వలాభం కోసం నిర్వహిస్తున్న పనులో అర్థం కాక కస్టమర్లు అయోమయానికి గురవుతూ ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. ఇంతటి నిర్లక్ష్య ధోరణి కంచే చేనుమేస్తున్న చందంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇది కేవలం ప్రజా ప్రతినిధులకా ? లేక అధికారులకా ? అనే ప్రశ్నలకు తెరలేపుతున్నాయి. ఇందులో సామాన్యులకు కుడా లేఅవుట్‌కు ఎన్నో నిభందనలు జారీ చేస్తూ ఉండడంతో వీరికి మాత్రం ఏ నిబంధనలు వర్తించవా ?, లేక ఉండవా ? అని లేఅవుట్ చూడడానికి వచ్చిన కస్టమర్లు వాపోతున్నారు. జరిగే తథంగాన్ని చూస్తున్న ప్రజానీకం ఇది కస్టమర్లకు లాభమా? నష్టమా? అనుమానాలతో వేను తిరుగుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే సామాన్య ప్రజానీకం తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి పరిస్థితి నెలకొని ఉందని చెప్పకనే చెప్పవచ్చని విశ్లేషకులు,స్వచ్ఛంద సంస్థ నాయకులు, అభ్యుదయ విశ్లేషకులు, నాయకులు స్థానిక ప్రజలు గుసగుసలాడుకోవడం పరిపాటిగా మారింది.

ప్రజ్వల్ సంస్థ సేవలు అభినందనీయం

వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ - పర్వతగిరి

రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రజ్వల్ సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ వారు పర్వతగిరి మారి సంస్థ కార్యాలయం నందు శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా మారి సంస్థ ఆవరణలో మొక్కలు మొక్కను నాటారు.అనంతరం ప్రజ్వల్ సంస్థ వారు చేస్తున్న కార్యక్రమాలను, నర్సరీ ని సందర్శించి ఏమేమి మొక్కలు పెంచుతున్నారు అని నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె సంతప్తి వ్యక్తం చేశారు. ప్రజ్వల్ సంస్థ వారు 15600 మంది రైతులకు అందిస్తున్న సేవలకు గాను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో బాగంగా వరలక్ష్మి మహిళా సంఘానికి వర్మి కంపోస్ట్ తయారీ ప్లాస్టిక్ బెడ్లను, డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ - బి సి ఐ ప్రాజెక్ట్ లో ఉన్న ఉత్తమ రైతులకు డెమో కిట్ ని కూడా అందించారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ వారు రాంపూర్ డంపింగ్ యార్డులో తయారు చేసిన సిటీ కంపోస్ట్ ని ప్రజ్వల్ సంస్థ వారు తీసుకు వచ్చి ప్రాసెస్ చేసి రైతులకు అతి తక్కువ ధరకు అందిస్తున్నదుకు దానికి వరంగల్ గోల్డ్ అని నామకరణం చేసి పోస్టర్ ని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఇందుకు గాను కలెక్టర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ సంజీవ రెడ్డి, డిఆర్డిఎ పిడి సంపత్ రావు, డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఇండియా అసోసియేట్ డైరెక్టర్ వంశీకష్ణ, తహసీల్దార్ వెంకట స్వామి,ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్, ఎంపిఓ పాక శ్రీనివాసులు, ప్రజ్వల్ అధ్యక్షులు ఎర్రబెల్లి ప్రకాష్ రావు, నవజీవన్ సొసైటీ అధ్యక్షులు వెంకన్న, ప్రజ్వల్ సి ఈ ఓ రామమూర్తి,



ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్, ప్రాజెక్ట్ మేనేజర్ ఇన్నరెడ్డి,పి యు మేనేజర్ శ్రీధర్ తీటి, వర్షిణి, మానస, సంస్థ సిబ్బంది స్కై లాబ్, భద్రు నాయక్, మహిళా సంఘాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రూర్బన్ పనులను వేగవంతం చేయాలి

మండలం లో రూర్బన్ పథకం లో బాగంగా నిర్మించబడుతున్న పలు అభివద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులకు సూచించారు.మండల కేంద్రం లో జరుగుతున్న రూర్బన్ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చక్రాల సంతోష్ కుమార్, తహసిల్దార్ వెంకటస్వామి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచేదీ నేనే : ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-సంగెం

వచ్చిపోయే నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని, మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే.. ఎమ్మెల్యేగా గెలిచేది నేనే.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించే బాధ్యత కూడా నాదే.. కాబట్టి ఎవరూ అధైర్య పడద్దని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా రూ.70లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు,మహిళా భవనం,గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో పథకాలు అమలు చేయడంతోపాటు అభివద్ధిలో తెలంగాణను సీఎం కేసీఆర్ నంబర్ వన్‌గా నిలిపారన్నారు.రానున్న రోజుల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు తప్ప ఏ పార్టీకి మద్దతు ఇచ్చే అవకాశం లేదన్నారు.మహిళల్లో ఆర్థిక చైతన్యం పెరిగి, సామాజికంగా గౌరవం దక్కేలా పారిశ్రామికవేత్తలుగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు.మహిళా సంఘాలను బలోపేతం చేసిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు అన్ని అవకాశాలు కల్పించామని వెల్లడించారు.కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు నియోజకవర్గంలోని కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యమని పేర్కొన్నారు.సిఎం కేసీఆర్ సహకారంతో



నియోజకవర్గంలో ఎంతో అభివద్ధి జరిగిందని,ప్రజలందరి సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివద్ధి చేయడానికి శక్తివంచన లేకుండా కషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూజారి ఉమాదేవి గోవర్ధన్,ఎంపిటిసి గాయపు ప్రచూరణ భాస్కర్ రెడ్డి,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు,ఎంపీపీ కందగట్ల కళావతి,జడ్పిటిసి గూడా సుదర్శన్ రెడ్డి,వైస్ ఎంపీపీ బుక్కమల్లయ్య,మండల రైతు బంధు కమిటీ కన్వీనర్ కందగట్ల నరహరి,సొసైటీ చైర్మన్ కుమారస్వామి,మండల పార్టీ అధ్యక్షులు పసునూరి సారంగపాణి,వివిధ గ్రామాలసర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ కమిషనర్‌గా పదోన్నతిపొందిన భద్రకాళి ఆలయ ఈ ఓ శేషు భారతి

నవతెలంగాణ-మట్టెవాడ



చరిత్ర ప్రసిద్ధిగాంచిన ఓరుగల్లు శ్రీ భద్రకాళి అమ్మవారి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శేషు బారతికి అసిస్టెంట్ కమిషనర్ గా పదోన్నతి లభించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి ప్రభుత్వ ఉత్తర్వులు శుక్రవారం వెళ్లడయ్యాయి. విషయం తెలిసిన వెంటనే భద్రకాళి ఆలయ కార్య నిర్వహణ అధికారి శేషు భారతికి అన్ని వైపుల నుండి శుభాకాంక్షలు వెల్లువల వచ్చాయి. భద్రకాళి అమ్మవారి దీవెనో ఏమో కానీ ప్రస్తుత కార్యనిర్వహణ అధికారికి ముందు భద్రకాళి దేవస్థానం ఆలయ కార్య నిర్వహణ అధికారిగా బాధ్యతలు నిర్వహించిన సునీత కూడా అసిస్టెంట్ కమిషనర్ గా పదోన్నతి పై వెళ్ళింది ఆమె స్థానంలో శేషు భారతి కాలేయ నిర్వహణ అధికారిగా బాధ్యతలు చేపట్టుతున్న ప్రస్తుత సమయంలో ప్రస్తుత కార్యనిర్వహణ అధికారికి అసిస్టెంట్ కమిషనర్ గా పదోన్నతి రావడం పై భద్రకాళి అమ్మవారి దీవెనలు ఉంటే ఏదైనా సాధ్యమే అని భక్తులు చర్చించు కొంటున్నారు.

శ్రావణ శుక్రవారం తో కిటకిటలాడిన భద్రకాళి ఆలయం

శ్రావణ శుక్రవారం సందర్భంగా భద్రకాళి దేవాలయం భక్తుల తాకిడితో కిటకిట లాడింది అధిక శ్రావణమాసం ముగిసిన పిమ్మట నిజస్ శ్రావణ మాసంలో మొట్టమొదటి శుక్రవారం సందర్భంగా ఓరుగల్లు ఇలవేల్పు భద్రకాళి ఆలయాన్ని సందర్శకులు భారీ సంఖ్యలో దర్శించుకున్నారు ఉదయం నుండి క్యూలైన్లు కిటకిట లాడాయి. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ కార్యనిర్వహణ అధికారి శేషు భారతి అన్ని వసతులను సమకూర్చారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా భద్రకాళి ఆలయంతోపాటు అంట రోడ్డులోని సంతోషిమాత ఆలయం భక్తుల రద్దీతో కిటకిటలాడింది.

నవతెలంగాణ
ములుగు, భూపాలపల్లి
శనివారం 19 ఆగస్టు 2023

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-గణపురం



నూతనంగా ఎంపికైన భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పోల్సాని.లక్ష్మీ నరసింహరావును శుక్రవారం న్యూట్రిషన్ క్లబ్‌లో క్లబ్ ఆపరేటర్స్ కూరాకుల రాణి, చెన్నూరి వెంకటరమణ, ఎంపీటీసీ చెన్నూరి రమాదేవిమధుకర్‌ల ఆధ్వర్యంలో సన్మా నించారు. ఈసందర్భంగా ఎంపీటీసీ చెన్నూరి రమాదేవిమధుకర్ మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు వరంగల్ రూరల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి. బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు లక్ష్మీనరసింహారావు చేస్తున్న సేవలను గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీకాళేశ్వరం దేవస్థానం సూపరింటెండ్‌గా శీనివాస్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ- మహదేవ్‌పూర్



మహదేవ్‌పూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థానం సూపరింటెండెంట్‌గా బుర్రి శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇదే దేవస్థానంలో సీనియర్‌అసిస్టెంట్‌గా సూపరింటెండెంట్‌గా ఇన్‌ఛార్జ ఈవోగా పనిచేసి బదిలీపై జమలాపురం వెళ్లి మళ్లీ ఇదే దేవస్థానంలో సూపరింటెండెంట్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

సొంతగూటికి చేరిన ఎంపీపీ బన్సోడ రాణిబాయ్‌రామారావు



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మహదేవ్‌పూర్ మండల ఎంపీపీ బన్సోడ రాణిభాయ్‌రామారావు. ఈసందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సరైన గుర్తింపు ఉంటుందని వచ్చే అసెంబ్లీ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు దండు రమేష్, మహదేవ్‌పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, కాటారం ఎంపీపీ సమ్మయ్య, జెడ్పిటిసి శారద, అన్నారం ఎంపీటీసీ దుర్గయ్య మహదేవపూర్ ఎంపిటిసి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాజబాబు, సీనియర్ నాయకులు యూత్ నాయకులు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండల జర్నలిస్టుల ఇండ్ల స్థలాల మంజూరు కోసం శుక్రవారం తహసిల్దార్ సత్యనారాయణ స్వామికి వినతి పత్రాన్ని అందజేశారు. స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బండి సోమయ్యగౌడ్, కార్యదర్శి సామల తిరుపతిరెడ్డి, టియుడబ్ల్యూజెహెచ్ 143 జిల్లా నాయకులు పట్టేంకోటి లింగం, సీనియర్ జర్నలిస్టు కటకం రాజు నేతృత్వంలో జరిగిన సమావేశంలో మండలంలోని విలేకరులు సమావేశమై ఇళ్ల స్థలాల మంజూరు కోసం తీర్మానం చేసుకోవడం జరిగింది. అనంతరం సోమయ్య గౌడ్, తిరుపతి రెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయానికి తరలివెళ్లి వినతి పత్రాన్ని అందజేశారు. గత 25 సంవత్సరాల నుంచి రిపోర్టర్లుగా కొనసాగుతున్న ఇప్పటివరకు తమకు ఇండ్ల స్థలాలు లేక పోవడం విచారకరమన్నారు., వచ్చిన ప్రతి ఎమ్మార్వోకు ఇళ్ల స్థలాల విషయం తెలిపిన స్పందన కరువైందని, ఇప్పటికైనా మీరు స్పందించి తమకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయించాలని తహసీల్దార్ సత్యనారాయణస్వామిని కోరారు. ఈకార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులతో పాటు మహమ్మద్ రహీంపాషా, అంబాల రవీందర్, నామాల రమేష్, బండి సమ్మయ్యగౌడ్, బత్తుల వెంకటేశ్వర్లు, రొంటాల శంకర్, ములకనూరు భిక్షపతిలు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ మహమ్మద్ షఫీలు సానుకూలంగా స్పందించారు.

నేడు జిల్లా కేంద్రంలో 5 కే రన్ నిర్వహణ

నవతెలంగాణ-భూపాలపల్లి

నేడు జిల్లా కేంద్రంలో 5కే రన్ ఓటు ప్రాముఖ్యతపై అవగాహన నిమిత్తం అంబేద్కర్ స్టేడియం నుండి. ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం మీదుగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఆగస్టు 19న ఓటర్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే విధంగా ఓట్ ఫర్ షూర్ అనే నినాదంతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 5కే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో భూపాలపల్లి నియోజకవర్గ కేంద్రంలో ప్రతి ఒక్కరూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రచారం కల్పిస్తూ 5కే రన్ ను నిర్వహిస్తామని తెలిపారు.

పంతకాని రాజుకు ఫోటో ఆఫ్ ది ఇయర్ జాతీయ అవార్డు



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన వర్ధమాన చాయా చిత్రకళాకారుడు పంతకాని రాజుకు ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా(పిఎఐ) సౌజన్యంతో ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్(ఐఐపిసి) సహకారంతో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఆగస్టు 19 సందర్భంగా నిర్వహించిన నేషనల్ లెవెల్ ఫోటో కాంటెస్ట్‌లో ఫోటో ఆఫ్ ది ఇయర్ జాతీయ అవార్డు లభించింది. విజయవాడ పట్టణంలోని బాలోత్సవ్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పిఏఐ పౌండర్ చైర్మన్ టి.శ్రీనివాసరెడ్డి, ప్రముఖుల చేతుల మీదుగా ఈఅవార్డును అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకంపై నిర్వహించిన కాంటెస్ట్‌లో జాతీయ అవార్డు దక్కడం విశేషమని, ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా విడుదల చేసిన ప్రత్యేక సంచిక కవర్ పేజీపై నేను తీసిన ఛాయా చిత్రాన్ని ప్రదర్శించిందుకు సంతోషంగా ఉందన్నారు. ఈఅవార్డు వచ్చినందుకు మహదేవ్‌పూర్ వాసిగా గర్వపడుతున్నానన్నారు.

అటవీ గ్రామాల దశాబ్దాల కల నేరవేర్చిన జెడ్పి చైర్మన్ పుట్ట



నవతెలంగాణ-మల్హర్ రావు

మంథని నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జిల్లా జెడ్పి చైర్మన్ జక్కు శ్రీహర్షినిలు మండలంలోని తాడిచెర్ల నుంచి కిషన్ రావు పల్లి ఫారెస్ట్ నుంచి భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు ఫారెస్ట్ అనుమతులు తీసుకొచ్చి అటవీ గ్రామాల దశాబ్దాల కల నెరవేర్చారని మండల బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఇందుకు శుక్రవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో విలేకరుల సమావేశంలో వారికి మండల ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు గోనే శ్రీనివాసరావు, పిఏసిఎస్ చైర్మెన్ మల్కా సూర్యప్రకాష్ రావు, మండల కోఆప్షన్స్ సభ్యులు అయుబ్‌ఖాన్, మండల అధికార ప్రతినిధి, కాళేశ్వర దేవస్థానం డైరెక్టర్ బండి రాజయ్య, సర్పంచ్‌లు విజయనాగేశ్వరరావు, సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు మార్కు, మల్లేష్, సుంకరి రాణి, యాదగిరి రావు, రవి, బాలాజీ, సదానందంలు పాల్గొన్నారు.

గడువులోగా పోలింగ్ బూత్‌లలో బీఎల్ఎలను నియమించు కోవాలి

కొత్త ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



రాబోయే ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షా నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 21 ఆగస్ట్ నుండి కొత్త ఓటరు నమోదుకు ఫామ్స్ తీసుకోవడం జరుగుతుందని మీ పరిసర ప్రాంతాల్లో గాని మీ గల్లీల్లో గాని ఇప్పటి వరకు ఓటు నమోదు చేసుకోని వారిని గుర్తించి వారికి ఓటు హక్కును వినియోగించు కునేలా ఆయా పార్టీల నాయకులు కృషి చేయాలన్నారు.01 అక్టోబర్2005 నుండి 01 అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు దాటిన ప్రతి యువతియువకులను గుర్తించి ఓటు హక్కు కల్పించే విధంగా సహకరించాలన్నారు. 25 నుండి 26 సంవత్సరాలు కలిగిన ప్రతి వ్యక్తికి ఎక్కడెక్కడ ఓటు హక్కును కలిగే ఉంటారు అటువంటి వారిని గుర్తించి పూర్తి సమాచారం సేకరించి అవ్యక్తి గత కొన్ని సంవత్సరాల నుండి మన ప్రాంతంలో నివసించినట్లయితే అతనికి ఓటు హక్కును కలిపించే విధంగా అందరు కృషి చేయాలని అలాగే అక్టోబర్ 4 తేదీ వరకు మీకు ఫైనల్ ఓటరు లిస్ట్ ఇస్తామని అందులో మీకు ఏమైనా అభ్యంతరాలు అంటే దృష్టికి తీసుకురావలని బార్డర్ లో పనిచేసే వాళ్లకు ఫారం-6ఎ ద్వారా అప్లై చేసుకుంటే నేరుగా వారు పనిచేసే చోటుకు వెళుతుందని తద్వారా వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకోవచ్చన్నారు. అలాగే ఆయా పార్టీల రాజకీయ పార్టీలు కొత్త ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని ఎలెక్షన్ కమిషన్ పిలుపు మేరకు నేడు జరగబోయే 5 కె రన్ కార్యక్రమంలో అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి ఆర్‌డీఓ రమాదేవి, ఎలెక్షన్ డీటి అబ్బాస్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సాగులో ఉన్న ప్రతి ఒక్కరికీ పట్టాలివ్వాలి: సీపీఐ(ఎం)



నవతెలంగాణ-వెంకటాపురం

సంవత్సరాల కాలంగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన రైతుల అందరికి పట్టాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ(ఎం)పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు. అనంతరం సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, భద్రాచలం నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్యలు మాట్లాడుతూ మండలంలో వేలాది ఎకరాల్లో గిరిజనులు 30 ఏళ్లుగా పొడువ్యవసాయం చేస్తున్నారన్నారు. సంవత్సరాల పాటు పోరాటాలు ఉద్యమాల ఒత్తిడికి రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది పోడు భూముల సర్వే చేపట్టిందన్నారు. సర్వే చేసిన అధికారులు కేవలం 469 మందికి మాత్రమే పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకొన్నారని ఎద్దేవాచేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు హక్కుపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిగిలిన వారిని వదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ సంరక్షణ చట్టం పేరుతో పోడు సాగులో రైతన్న దగ్గర భూములన్ని వెనక్కి లాక్కొని కార్పోరేట్ సంస్థలకు అప్పగించేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వంక రాములు గ్యానం వాసు, పర్శిక రాంబాబు, శ్రీలత, కుర్సం మల్లయ్య, కుంజా శంకర్, రాంబాబు, ఇళ్ళ మాణిక్యం, ఇర్పా పెంటయ్య, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

రెండవ ఏఎన్ఎంలను బేషరతుగా రెగ్యులరైజ్ చేయాలి

సమ్మెను ప్రారంభించిన

సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున రావు

నవతెలంగాణ-ములుగు



రెండవ ఏఎన్ఎంలను బేషరతుగా రెగ్యులర్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్ డిమాండ్ చేశారు. రెండవ ఏఎన్ఎంల సమ్మెను మూడవరోజు శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బేశజాలకు పోకుండా 16 సంవత్సరాల సర్వీసును గుర్తించి పరీక్షలతో సంబంధం లేకుండా వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించేంతవరకు సీపీఐ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని తెలిపారు. ఈసమ్మె కార్యక్రమానికి బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు శనిగరపు నరేష్, అసెంబ్లీ అధ్యక్షులు వేంపల్లి వీరస్వామి, రాజశేఖర్ వర్మ, రమేష్ గారెలు సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బండి నరసయ్య, ముత్యాల రాజు, జక్కుల ఐలయ్య, రెండవ ఏఎన్ఎంల సంఘం జిల్లా అధ్యక్షులు పాయం సరోజన, జిల్లా ప్రధాన కార్యదర్శి కోడి సుజాత, జిల్లా ఉపాధ్యక్షురాలు సిలువేరు వజ్ర, ఏఎన్ఎంస్ సోమలక్ష్మి రజిత, సులోచన, రమాదేవి, వీరలక్ష్మి మంగ సూర్యకాంతం, శకుంతల, మమత ఈశ్వరి, చంద్రకళ సునీత, సబిత, సంపూర్ణ, వెంకటమ్మ ,60 మంది కార్మికులు పాల్గొన్నారు.

బూరుగుపేట వరద బాధితులకు ప్రభుత్వ సాయం



79మందికి రూ.5వేల నగదు, నిత్యవసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ-ములుగు

వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జడ్పీ చైర్పర్సన్ నాగజ్యోతి అన్నారు. వెంకటాపూర్ మండలంలోని బూరుగుపేట గ్రామంలో వరద నష్టానికి గురైన 79 మంది వరద బాధితులకు ఒక్కొక్కరికి రూ.5000 నగదు, 4 వేల విలువ గల నిత్యవసర సరుకులను ఎటునాగారం ఐటిడిఎ పిఓ అంకిత్ తో కలిసి జెడ్పీ చైర్మన్ నాగజ్యోతి శుక్రవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే గృహలక్ష్మి పథకంలో వరద బాధితులకు ప్రథమ ప్రాధాన్యం ఉంటుందని, నష్టపోయిన ప్రాంతాల్లో పర్యవేక్షించి త్వరగా నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేయాలని ఆమె అధికారులకు సూచించారు. వరద బాధిత ప్రాంతాల్లో ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికన నిర్మాణాలు చేయనుందని, లోతట్టు ప్రాంత ప్రజలకు ఆవాసయోగ్యమైన ప్రాంతాలను గుర్తించి వారిని అక్కడకు బదిలీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుందన్నారు. ఈకార్యక్రమంలో వెంకటాపూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, జెడ్పిటిసి గై రుద్రమదేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, సీనియర్ నాయకులు మలక రమేష్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ శ్రేణులు, తాహసిల్దార్ ఎంపీడీవో, అర్ఐ తదితరులు పాల్గొన్నారు.

వర్షంలో ఎమ్మెల్యే సీతక్క ఏజెన్సీలో విస్తృత పర్యటన

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి



ఏఐసీసీ మహిళా అధ్యక్షురాలు, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క శుక్రవారం భారీ వర్షం కురుస్తుండగా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పేద ప్రజల కోసం తాడ్వాయి మండలంలో విస్తృతంగా పర్యటించి, పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. బీరెల్లి గ్రామానికి చెందిన జాజ సమ్మక్క వారి కుటుంబాన్ని పరామర్శించారు. అంకంపల్లి సర్పంచ్ వట్టం సావిత్రి బాలరాజులు బైక్ పై నుండి పడి అనారోగ్యంతో ఉండడంతో వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు. నర్సాపూర్ (పిఏ) గ్రామానికి చెందిన ఈసం సమ్మక్క, నాలి పుల్లయ్య, సునారికాని మల్లయ్యలు మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలియజేశారు, వారి కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. జవ్వాజి రాజు అనారోగ్యంతో బాధపడడంతో వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు. అనంతరం కాటాపూర్ గ్రామంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఇందారపు లాలయ్య అపెండిక్స్ ఆపరేషన్ చేయించుకొని అనారోగ్యంతో ఉండగా వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు. పలు కుటుంబాలను పరామర్శించి, బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, కాటాపూర్ మాజీ సర్పంచ్ ముజాఫర్ హుస్సేన్, సీనియర్ నాయకులు అర్రెం లచ్చుపటేల్, సర్పంచ్‌లు ఇర్ప సునీల్ దొర, ఇర్ప అశ్విని సూర్యనారాయణ, నరసింహస్వామి, బీరెల్లి మాజీ సర్పంచ్ బెజ్జూర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాయ వెంకటేశ్వర్లు(కోడి), శివానంద్ స్వామి, మేడిశెట్టి ఆనందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేవిధంగా చూడాలి



నవతెలంగాణ-ములుగు

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేవిధంగా చూడాలని, వరదలతో దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమత్తులు చేపట్టాలని ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షులు గండ్రకోట శ్రీదేవి సుధీర్‌యాదవ్ అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్ లు ప్రభుత్వ అధికారులు, ఎంపీడీఓ ఇక్బాల్ , తహసీల్దార్ ఎస్.విజయ్ భాస్కర్ హాజరయ్యారు .ఈసమావేశం లో వివిధ శాఖల పని తీరుపై సమీక్షించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత నెలలో కురిసిన అతి భారీ వర్షాలు కురవడం వలన దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేయించాలని ఆర్అండ్ బి అధికారులకు సూచించారు. గ్రామాలలో వర్షాకాలం లో వచ్చే సీజనల్ రోగాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారికి రోగాల నివారణకు తగు సూచనలు ఇవ్వాలని పీహెచ్ అధికారులకు తెలిపారు. మిషన్ భగీరథ డిపార్టుమెంట్‌కు సంబందించిన అధికారులకు మంచి నీటి సరఫరా ప్రతి గ్రామానికి అందిచాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు, గర్భిణీ లకు పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. ముఖ్యంగా బిసి బంధు, దళిత బంధు, గృహలక్ష్మి పథకాలు మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలనీ ఎంపీపీ అధికారులకు సూచించారు. మిగతా శాఖల తమ తమ శాఖలకు సంబందించిన ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఈసమావేశంలో ఎంపీటీసీ లు పోరిక విజయ్‌రామ్‌నాయక్, జన్నారపు శ్రీను, మాచర్ల ప్రభాకర్, గొర్రె సమ్మయ్య, జాటోత్ లాలు, పూజారి రమాదేవి, ఆరెందుల రాధిక కుమార్‌లు ఎంపీడీఓ ఇక్బాల్, తహసీల్దార్ విజయ్‌భాస్కర్ ఏపిఓ రాజు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమాక్య భవనాలు మంజూరు చేయాలి

జడ్పీ చైర్మన్ నాగజ్యోతికి వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-ములుగు

వెంకటాపూర్ మండల కేంద్రానికి వచ్చిన జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతికి వెంకటాపూర్ మండలం అధ్యక్షులు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పాలంపేట, వెంకటాపూర్, రామంజపూర్, నల్ల గుంట గ్రామాల గ్రామ సమాక్య అధ్యక్షులు వివోఏలు మాకు గ్రామ సమాఖ్య భవనాలు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఇందుకు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి సానుకూలంగా స్పందించి పై అధికారుల, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యవతి రాథోడ్ దృష్టికి తీసుకుపోయి త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి తో కలిసి వారి స్వగహంలో జడ్పీ చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, సీనియర్ నాయకులు మల్క రమేష్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు రామిల్ల రాజేందర్, వివిధ గ్రామాల వివో అధ్యక్షులు రెడ్డి వనమాల, రామిల్ల జ్యోతి, ఎండి పారిస్సా బేగం, ఈనుగాల అరుణ, ముప్పని రోష, వివోఏలు శెట్టి, మంజుల, తైనేని సరోజన, సాద రాజ ప్రమీల, మంతెన రామ, మోత్కూరి సరళ, నాగుల సత్యనారాయణ, వివిధ గ్రామాల గ్రామ సమాక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తాడిచెర్ల టూ భూపాలపల్లి పారెస్ట్‌లో రోడ్డుకు అనుమతులు



నవతెలంగాణ-మల్హర్ రావు

మండలంలోని తాడిచెర్ల, పెద్దతూండ్ల, చిన్నతూండ్ల, అడ్వాలపల్లి, దుబ్బపేట గ్రామాల ప్రజలు ఎప్పుడెప్పుడా అని దశాబ్దాల కాలం నుంచి ఎదురు చూస్తున్న మండల కేంద్రమైన తాడిచెర్ల టూ కిషన్‌రావుపల్లి రిజర్వు పారెస్ట్ నుంచి భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు సుమారుగా 7 కిలో మీటర్ల మేర తార్ రోడ్డు నిర్మాణం కొరకు ఎట్టకేలకు అటవీశాఖ నుంచి అనుమతులు వచ్చినట్లుగా తెలిసిందని, ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు శనివారం రానున్నట్లుగా హైదరాబాద్‌లో పారెస్ట్, ఆర్‌అండ్‌బి ఉన్నతాధికారులు సమీక్ష సమావేశంలో తెలిపినట్లుగా మండల ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మండల ప్రజల చిరకాల కోరిక త్వరలో నెరవేరబోతుందన్నారు. రోడ్డు నిర్మాణం కొరకు ఫారెస్ట్ నుంచి అటవీశాఖ అనుమతులు రావడానికి కృషి చేసిన జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా , భూపాలపల్లి జిల్లా డిఎఫ్ఓ లావణ్యలకు మండల ప్రజల తరపున ఎంపీపీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అటవీ నుంచి రోడ్డు అనుమతులు ఇవ్వాలని ఎన్నో ఏళ్ల నుంచి చేసిన కష్టం ఫలించిదన్నారు. అటవీ నుంచి రోడ్డు నిర్మాణం చేయడంతో మండల ప్రజలకు రవాణా వెతలు తీరి ప్రయాణం సుగుమనం అవడమే కాక జిల్లా కేంద్రానికి 40 కిలోమీటర్ల దూరబారం తగ్గుతుందన్నారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, రమేష్‌రెడ్డి, వార్డు సభ్యులు కుంట సది, మేనం సతీష్, కాంగ్రెస్ యూత్ నాయకుడు బొబ్బిలి రాజు గౌడ్‌లు పాల్గొన్నారు.

గృహలక్ష్మీ ఇంటింటి సర్వే

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహదేవపూర్ మండలంలోని అన్నారం, రాపల్లి కోట గ్రామాల్లో, మండలంలోని అన్ని గ్రామాల్లో గృహలక్ష్మి సర్వే ఇంటింటి సర్వే వెరిఫికేషన్ పూర్తి చేశారు. అన్నారంలో 180 లబ్ధిదారుల సర్వే చేశారు. ఈసర్వేలో పంచాయతీ కార్యదర్శి మంజూరు నవాజుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ అరుణ్ కుమార్, వి.రవీందర్ కారోబార్ రాపల్లి కోట తహసీల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ రఘు తదితరులు పాల్గొన్నారు.

మొరంచపల్లి వరద బాధితులకు చేయూత

నవతెలంగాణ-చిట్యాల



గత కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు గ్రామమంతా నీటమునిగి ఏమి లేని అనాధలుగా మిగిలిన భూపాలపల్లి మండలం మోరాంచపల్లి గ్రామ ప్రజలకు మీకు మేమున్నామని మానవత ధృక్పథంతో చిట్యాల మండలం గుంటూరు పల్లి గ్రామ ప్రజలు చేయూత ని అందించారు. గుంటూరు పల్లి గ్రామ సర్పంచ్ పువ్వాటి రాణివెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామంలో విరాళాలు సేకరించి రూ.లక్ష 30 వేల వంట సామాగ్రిని కొనుగోలు చేసి శుక్రవారం మోరంచ పల్లె గ్రామ వరద బాధితులకు ప్రతి ఇంటికి అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాణివెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం కురిసిన వర్షానికి మోరంచ పల్లె గ్రామ వరద తాకిడికి సర్వం కోల్పోయి నిరాశరాయులైనారని మా గ్రామ ప్రజలకు తెలుపగా అందరు చలించి సహకరించి విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈసందర్భంగా మాకు సహకరించిన మా గ్రామ ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు. వారికి సహాయం చేయడం పట్ల గుంటూరు పల్లె గ్రామ ప్రజల్ని మండల ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యుత్‌ఘాతానికి గేదె మృతి

నవతెలంగాణ-మల్హర్ రావు

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో రూ.50వేల విలువగల గేదె మృతిచెందిన సంఘటన మండలంలోని కొండంపేట గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గేదె యజమాని తోటపల్లి రాజయ్య పూర్తి కథనం ప్రకారం గేదేను ఉదయాన్నే మేతకు వదిలిపెట్టే క్రమంలో స్తంభం సపోర్ట్ తీగ ప్రమాదవశాత్తు షాక్ గురై గేదె అక్కడికక్కడే చనిపోయినట్లుగా కన్నీరుమున్నీరయ్యాడు. గేదె రోజుకు రూ.200 పాలు ఇవ్వడంతో తన కుటుంబ పోషణ జరిగేదని, అకస్మాత్తుగా గేదె చనిపోవడంతో కుటుంబ పోషణ భారమై రోడ్డున పడ్డామని ఆర్థికంగా విద్యుత్ శాఖ అధికారులు, ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ
శనివారం 19, ఆగస్టు 2023

ఇంకుడు గుంతలను నిర్మించాలి : ఎంపీడీవో



నవతెలంగాణ-కమలాపూర్

ఇంకుడు గుంతలను నిర్మించడం వల్ల భూగర్భజలాలు కలుషితం కాకుండా ఉంటాయని ఎంపీడీవో పల్లవి అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పల్ జీపీ పరిధిలో ఈజీఎస్ నిధులతో నిర్మించిన డ్రైనేజీ చివర ఇంకుడు గుంత పనులను ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైనేజీలో వచ్చిన నీరంతా ఇంకుడుగుంతలో ఇంకేవిధంగా డ్రైనేజీ చివర రూ. 90 వేలతో ఉప్పల్ బస్టాండు వెనుక భాగంలో నిర్మించారు. దీనివలన డ్రైనేజ్ నుండి వచ్చే నీరు ఈ ఇంకుడు గుంతలో ఫిల్టర్ అయి భూగర్భ జలాలు కలుషితం కాకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో రమేష్, ఈసీ కార్తీక్, టీఏ వెంకటరామ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం సర్పంచ్ పర్వతగిరి రాజు

నవతెలంగాణ-ఆత్మకూర్

గ్రామ యువతకు స్థానిక సర్పంచ్ పర్వతగిరి రాజు ఆదర్శమని గ్రామ యువజన సంఘాల నాయకులు కొనియాడారు. శుక్రవారం సర్పంచ్ పర్వతగిరి రాజును గ్రామపంచాయతీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి మాట్లాడారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని సర్పంచ్ పదవి నుండి తొలగించి పార్టీ మారాలని ఒత్తిడి తెచ్చిన ఎమ్మెల్యేలే అమ్ముడుపోతున్న తరుణంలో పార్టీ మారకుండా నమ్ముకున్న సిద్ధాంతాలకు, విలువలకు కట్టుబడి ఉండి యువతకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఇక ముందు కూడా పార్టీలకతీతంగా యువత సర్పంచ్ రాజు ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. సర్పంచు కలిసిన వారిలో సందీప్, ఎల్లబోయిన శ్రీశైలం, దుగ్యాల కిరణ్, కాడబోయిన రాజ్ కుమార్, నాగేల్లి సాయి, కుక్కల మణికంఠ, ఆడప నవీన్, క్రాంతి తదితరులు ఉన్నారు.

రైతులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం



నవతెలంగాణ-ఖానాపురం

రైతులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని ఒడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు కొత్తూరు గ్రామంలో నూతన వ్యవసాయ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల అభివద్ధికి పెద్దపీట వేసిందని అన్నారు. ఈ క్రమంలోనే రైతులకు ఎరువులు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రత్యేక కషితో కొత్తూరు గ్రామంలో వ్యవసాయ భవన నిర్మాణానికి భూమి పూజ చేశామని తెలిపారు. భవన నిర్మాణానికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నిధుల నుండి రూ.16.83 లక్షలు కేటాయించామన్నారు. త్వరితగతిన భవననిర్మాణ పనులు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకట నర్సయ్య, సొసైటీ వైస్ చైర్మన్ వేణు కష్ణ, సొసైటీ డైరెక్టర్ లక్ష్మన్, అశోక్, వార్డ్ నెంబర్లు, గ్రామపార్టీ ముఖ్య నాయకులు, మండల బాధ్యులు, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఆర్ఎస్ఎస్ గ్రామ కన్వీనర్ బాలు నాయక్ వార్డు మెంబర్స్ కోరే రాము, పోతరాజు కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్, కార్యదర్శి రవి, నాయకులు జాటోత్ సోదరులాల్, పోతరాజు కట్టయ్య, జేరిపోతుల వెంకటేశ్వర్లు, కర్నే వెంకటేశ్వర్లు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



నవతెలంగాణ-శాయంపేట

రక్తదానం ప్రాణదానంతో సమానం అని రిటైర్డ్ టీచర్ బరిగెల సుదర్శన్ అన్నారు. మండలంలోని కొత్తగట్టుసింగారం మాజీ సర్పంచ్ పెంబర్తి చంద్రమౌళి, యువకుడు కూకిడి సత్యనారాయణ (చంటి) రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి స్మారకార్థం గ్రామ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని 50 మంది యువకులు రక్తదానం చేశారు. వారికి సిహెచ్చి బ్లడ్ బ్యాంక్ డాక్టర్ అరుణ్ కుమార్, సిబ్బంది ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ టీచర్ సుదర్శన్ పాల్గొని మాట్లాడుతూ యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో ప్రయాణిస్తూ సమాజసేవకు పాటుపడాలని అన్నారు. యువతతోనే దేశాభివద్ధి జరుగుతుందన్నారు. రక్తదాన శిబిరం ఏర్పాటుచేసిన యూత్ అసోసియేషన్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోనాల రాజమౌళి, హెచ్ఎం తోటయుగంధర్, కూకిడి నాగేశ్వరరావు, ప్రసాద్, పెంబర్తి భరత్, శరత్, అఖిల్, నవీన్, కపిల్, సాయి, వినయ్, లక్ష్మణ్, శ్రీధర్, నవీన్, సునీల్ పాల్గొన్నారు.

నేడు సీడీసీలో మెగా జాబ్ మేళా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళాలను నిరుద్యోగులంతా సద్వినియోగం చేసుకోవాలిఇండస్ ఫౌండేషన్ చైర్మన్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి.హన్మకొండ, ఉమ్మడి వరంగల్ జిల్లా అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగం తో బాధపడుతున్న ప్రతిభ గల నిరుద్యోగ యువత ఉపాధి, ఉద్యోగఅవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈనెల 19న స్థానిక నయీమ్‌నగర్‌లోని సీడీసీ కళాశాలలో మెగా జాబ్ మేళాను ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందనీ పత్రికా ప్రకటన విడుదల చెయ్యడం జరిగింది.50పైగా కంపెనీలు ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి కావున ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

ముగిసిన క్రీడా ప్రవేశ ఎంపికలు



నవతెలంగాణ-హన్మకొండ

రెండు రోజులపాటు హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించిన క్రీడావసతి గహ ప్రవేశ ఎంపికలకు శుక్రవారం ముగిసాయి. ఈ ఎంపికలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి బాలబాలికలు హాజరయ్యారు. రెండవ రోజు నిర్వహించిన ప్రవేశ ఎంపికలకుగాను 41 మంది బాలురు 11మంది బాలికలు హాజరైనారని జిల్లా యువజన, క్రీడల అధికారి జి.అశోక్‌కుమార్ తెలియజేశారు. ఎంపికలకు హాజరైన బాలబాలికలు గ్రామీణ ప్రాంతాల్లో నుండి వచ్చిన వారైనను తమకు ఎలాంటి శిక్షణ లేనప్పటికీని చాలామంది బాలబాలికలు ఈ యొక్క పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినారని తెలియజేశారు. సాట్ అబ్జర్వర్ జి.అలెగ్జాండర్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ సీట్లలభ్యత ఆధారంగా అత్యుత్తమ ప్రతిభ చూపిన వారికి క్రీడా వసతి గృహంలో ప్రవేశం కల్పించబడునని సూచించినారు. డి వై ఎస్ ఓ హనుమకొండ గుగులోత్ అశోక్‌కుమార్, డిఎస్ఏ కోచ్‌లు, కార్యాలయ సిబ్బంది, యువజన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్‌ను సందర్శించిన అధికారులు



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ను శుక్రవారం ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యవసాయశాఖ అధికారులు, కార్యదర్శులు సందర్శించారు. ఈ సందర్భంగా వారికి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి, ఉన్నతశ్రేణి కార్యదర్శి బివి.రాహుల్‌లు పత్తి, మిర్చి, పసుపు-పల్లి, ధాన్యం ఆపరాల యార్డుల్లో జరుగుతున్న క్రయవిక్రయాలను వివరించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ అధికారులు,, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కామ్రేడ్ మురళి ఆశయ సాధనకు కృషి

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రతిఘటన ఉద్యమ దళపతి కామ్రేడ్ మురళి ఆశయ సాధన కోసం పోరాడు తామని భారత కార్మిక సంఘాల సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. ఎల్బీనగర్ లోని కార్యాలయంలో మురళి వర్ధంతి సందర్భంగా శ్రీనివాస్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 21సంవత్సరాల క్రితం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గుండాల మండలం రోళ్లగడ్డ అటవీ ప్రాంతంలో చంద్రబాబు ప్రభుత్వం సిపిఐ న్యూడెమోక్రసీ పార్టీ దళాలపై ఎటువంటి హెచ్చరికలు లేకుండా ముకుమ్మడిగా జరిపిన ఏకపక్ష కాల్పుల్లో మురళి అమరుడయ్యాడని గుర్తు చేశారు. దోపిడి ఉన్నంతకాలం ఉద్యమాలు సజీవంగా ఉంటాయని శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు ఆరెల్లి కష్ణ, ఎలకంటి రాజేందర్, సుమన్, రంజిత్, రవి పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి : కలెక్టర్ సిక్తాపట్నాయక్

స్మార్ట్ సిటీ పనులను పూర్తి చేయాలి
కాళోజీ కళా క్షేత్రం పనుల్లో వేగం పెంచాలి
దెబ్బతిన్న ప్రాంతాల్లో సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించాలి



నవతెలంగాణ-సుబేదారి

నగరంలోని జంక్షన్ లను నెలరోజుల్లో అభివద్ధి చేయాలని,పద్మాక్షి ఆలయం, జైన్‌టెంపుల్, కాపు వాడ నరసింహస్వామి ఆలయాలను అభివద్ధి చేయాలని, సరిగమపార్క్, మ్యూజికల్ గార్డెన్ పనులను పూర్తి చేయాలని, వరదముంపు, అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని అధికారులు శాఖల సమన్వయంతో పనులు సకాలంలో పూర్తిచేయాలని, జీడబ్ల్యూఎంసి, కుడా పనుల పురోగతిపై కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం వ్యాప్తంగా జరుగుతున్న అభివద్ధి పనుల్లో వేగంపెంచాలని, స్మార్ట్ సిటీ పనులను సకాలంలో పూర్తిచేయాలని ప్రభుత్వ చీఫ్‌విప్, దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గం పరిధిలో జీడబ్ల్యూఎంసీ ఎంసి, కుడా పరిధిలో జరుగుతున్నఅభివద్ధి పనులపై హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలోజిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజుయాదవ్, మున్సిపల్ కమిషనర్‌రిజ్వాన్ బా షా తో కలిసి శుక్రవారంసమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్‌విప్ మాట్లాడుతూ హనుమకొండ నగరంలోని డివిజన్ల పరిధిలో జరుగుతున్న జీడబుల్ ఎంసీ, కూడా పరిధిలో నిర్మాణం చేపట్టిన సిసి రోడ్లు, డ్రైన్లు పనులను సకాలంలో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. రానున్న ఒకటి, రెండు నెలల్లో పనుల న్నీ పూర్తి చేయాలని సూచించారు.

వరద ముంపు, అభివద్ధి పనులపై క్షేత్రస్థాయి పరిశీలన అవసరమని, రానున్న వారం రోజుల్లో అన్ని శాఖల అధికారులతో క్షేత్రస్థాయిలో సైతం పర్యటిస్తానని అన్నారు. అధికారులు ఆయా శాఖల సమన్వయంతో పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. వరదతో దెబ్బతిన్న ప్రాంతాల్లో త్వరగా సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మించాలి. నగరం ముంపు బారిన పడకుండా అన్నిచర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇంకా అవసరమైన చోట్ల అభివద్ధి పనుల ప్రారంభాలకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నిర్మాణం చివరిదశలో ఉన్న పనులను త్వరగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం కాళోజి కళా క్షేత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోందని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దష్టి ఉందని అన్నారు.

కాళోజీ కళా క్షేత్రం పనుల్లో వేగం పెంచాలని, కాళోజి జయంతి నాటికి ప్రారంభానికి సిద్ధం చేయాలని కుడా అధికారులను ఆదేశించారు. జంక్షన్‌లను, ఆలయాలను అభివృద్ధి చేయాలని, నగర సుందరీకరణలో భాగంగా కొత్త జంక్షన్ లను నెలరోజుల్లో అభివృద్ధి చేయాలని, జంక్షన్ ఏర్పాటుకు అవసరమైన స్థల సేకరణ సైతం పూర్తి చేయాలని జి డబ్ల్యూ ఎంసీ అధికారులను ఆదేశించారు. పద్మాక్షి ఆలయం, జైన్ టెంపుల్, కాపువాడ నరసింహస్వామి ఆలయాలను పరిధిలో అభివద్ధి పనులను చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. సరిగమ పార్క్, మ్యూజికల్ గార్డెన్ పనులను పూర్తి చేయాలని తెలిపారు.

అన్‌మాన్ కార్మికులకు న్యాయమైన వేతనం చెల్లించాలి

ఆర్టిజన్‌లుగా గుర్తించి ఖాళీల్లో భర్తీ చేయాలి
24న ఎన్‌పీడీసీఎల్ ముందు మహాధర్నా
సీఐటీయూ జిల్లాఉపాధ్యక్షుడు జీ.ప్రభాకర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ

ఎన్‌పీడీసీఎల్ పరిధిలో 2013 నుండి అన్‌మ్యాన్ కార్మికులుగా పనిచేస్తున్న 1600 మందికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని పబ్లిక్ గార్డెన్‌లో జరిగిన అన్‌మ్యాన్ కార్మికుల సమావేశానికి జి.ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్‌పీడీసీఎల్ కంపెనీ పరిధిలో పాత అయిదు జిల్లాలు నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలో 1600 మంది అన్‌మ్యాన్ కార్మికులు పని చేస్తున్నారని వీరందరూ ఐటిఐ, డిప్లొమా పూర్తి చేసిన వారేనని విద్యుత్ ఉద్యోగులు చిన్న,పెద్దభేదంలేకుండా ప్రతిపనిలో అన్‌మ్యాన్ కార్మికులను ఉపయోగిస్తున్నారన్నారు. వీరితో స్తంభాలు ఎక్కించడం, చెట్లు కొట్టడం, బిల్లులు రీడింగ్ తీయడం, డబ్బు బిల్లులు వసూలు చేయడం, నాన్ స్లాబ్ మీటర్ రీడింగ్ తీయడం, 33/11 కేవీలలో సమస్యలను పరిష్కరించడం,ఫ్యూజులు వేయడం వంటి పనులు రాత్రి, పగలు తేడా లేకుండా చేస్తున్నారన్నారు. వీరికి ఇచ్చే వేతనం పరిమితం చాకిరి మాత్రం భారీగా చేస్తున్నారు. పనిచేసే సందర్భాల్లో అనేక మంది కార్మికులు చనిపోయారని అందుకే అన్‌మ్యాన్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్‌మ్యాన్ కార్మికులను వెంటనే ఆర్టిజన్లుగా గుర్తించాలి విద్యుత్ సంస్థలో ఉన్న ఖాళీలను విద్యార్హతలను బట్టి వీరికి అవకాశం కల్పించాలి సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24న ఎన్పీడీసీఎల్ కార్యాలయం ముందు నిర్వహించనున్న మహాధర్నా కార్యక్రమానికి ఆన్‌మ్యాన్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు.

ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి : ఏఐటీయూసీ



నవతెలంగాణ-హనుమకొండ

ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ నాయకులు పనస ప్రసాద్ డిమాండ్ చేశారు. సెకండ్ ఏఎన్ఎం ఏఐటీయూసీ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా, వరంగల్ జిల్లా జిల్లా కేంద్రంలోని ఏకశిలా పార్క్ వద్ద నిరవధిక సమ్మె మూడవ రోజు దీక్షను ఉద్దేశించి ,ఏఐటీయూసీ, మాజీ జాతీయ కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ పనస ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా సేవలందిస్తున్న సెకండ్ ఏఎన్ఎం ల అందరినీ, ఎగ్జామ్ తో సంబంధం లేకుండా రెగ్యులరైజ్ చేయాలని కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించిన సెకండ్ ఏఎన్ఎంల కు ఉద్యోగ భద్రత కల్పించకపోవడంతో అభద్రత భావానికి గురించవలసి వస్తుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు , జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ ,జిల్లా సహాయ కార్యదర్శి దామెర కృష్ణ, గోవర్ధన చారి ఉపాధ్యక్షులు యండి యాకూబ్ జాన్ పాల్ ,సెకండ్ ఏఎన్ఎంల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుజాత ,రజిత ఉపాధ్యక్షురాలు సాలమ్మ, మంజుల, సుజాత రజిత పద్మ కరుణ సునీత బుజ్జమ్మ సుజాత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతున్న ప్రజలు

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూర్

ముఖ్యమంత్రి కెసిఆర్ సుపరిపాలన బిఆర్ఎస్ ప్రభుత్వంలో అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతున్న ప్రజలు పార్టీలో చేరుతున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.శుక్రవారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుంచి పలువురు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలను అందుకుంటున్న ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రభుత్వం నుండి పరకాల నియోజకవర్గానికి కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నానని అభివృద్ధిని చూసిన ప్రజలు పార్టీలో చేరేందుకు వస్తున్నారని అన్నారు. వారందరికీ అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి అన్ని విధాలుగా ఆదుకుంటానని అన్నారు. 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని ఎవరికీ ఏ అవసరం వచ్చిన నేరుగా వచ్చి నన్ను కలిస్తే వెంటనే మీ సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి భరోసానిచ్చారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందిస్తున్నానని అన్నారు.పార్టీలో చేరిన వారిలో ఉపసర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు వంగరి సమ్మయ్య,మాజీ పద్మశాలి సంఘం అధ్యక్షులు వంగరి నాగరాజు,కే బిక్షపతి, పోరెడ్డి కష్టారెడ్డి, రమణారెడ్డి,ఎండి ఇబ్రహీం తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షులు రేమిడి బుచ్చిరెడ్డి, సర్పంచ్ బీరం శ్రీలత రామకష్టా రెడ్డి,రాష్ట్ర యువ నాయకులు వంగాల భగవాన్ రెడ్డి,కాంతాల కేశవరెడ్డి,వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, తేనేటి రాజారాం రెడ్డి,పాపని రవీందర్,కంతాల రవీందర్ రెడ్డి,చిమ్మని బిక్షపతి, బలబద్ర రవి, శ్రీను, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

దారుణంగా ఉర్సు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి : బీజేపీ



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ కు చెందిన మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ ఒక గ్రూపు, ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మరో గ్రూపు లో ఉండడంవల్ల ఆరోగ్య శాఖకు సంబంధించిన హరీష్ రావు గ్రూపుతో సైక్యత లేకపోవడం వల్ల ఈరోజు వరంగల్ లో దావఖానాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని కుసుమ సతీష్ అన్నారు. శుక్రవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఉర్స్ ప్రస్తుతి హాస్పటల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్‌బాబు స్థానిక డివిజన్ అధ్యక్షులు శ్రీరామోజు మోహన చారి, మాచర్ల చిన్నారావు తో కలిసి సందర్శించారు. ఆసుపత్రిలో నెలకొన్న పరిస్థితులు దారుణంగా ఉన్నాయన్న ఆయన మాట్లాడుతూ ప్రస్తుతిహాస్పటల్ ఆవరణంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని అసలే ప్రభుత్వ ప్రోత్సాహం లేక ఎన్నో కోట్లు ఖర్చుచేసి నిర్లక్ష్యానికి గురవుతున్న ఈ దావకాన కుక్కల ఆవాసానికి కేంద్ర బిందువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడున్న మంత్రి వర్యులు ఒక గ్రూపు, ఎమ్మెల్యే నరేందర్ ఒక గ్రూపులో ఉండడంతో ఆరోగ్య శాఖ కు చెందిన హరీష్‌రావుతో సక్యత లేకపోవడం వల్ల ఆరోగ్యానికి సంబంధించిన స్థానిక దావఖానాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నా యని తెలియజేశారు. ప్రజలు ఇప్పటికైనా మేల్కొని కల్లిబొల్లి మాటలు చెప్పే నాయకులకు దూరంగా ఉండాలని ఆయుష్మాన్ భారత్ లాంటి పథకాలను ప్రవేశపెట్టిన బిజెపి తరపున నిలబడాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు బైరి నాగరాజు,సోషల్ మీడియా కన్వీనర్ ఆడపు వెంకటేష్,స్థానికులు దాసిఅజయ్, కొండమీది యుగేందర్, షేర్ల అనిల్, ఊరుగొండ రంజిత్, గుళ్ళపెల్లి సదానందం, పేర్న సాంబయ్య, బండారి ఉమామహేశ్వర్, చిప్ప సుమన్, రాజు, రాంపల్లి రాజేష్, బజ్జూరి మల్లేశం,ఒంటెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో సర్దార్ సర్వాయిపాపన్న 373 జయంతి



నవతెలంగాణ-వరంగల్

సర్దార్ సర్వాయి పాపన్న 373 జయంతిని జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా నిర్వహించారు. బిసి సంక్షేమ శాఖ అధికారి పుష్పాలత అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య హాజరై సర్వాయిపాపన్న చిత్ర పటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న జనగామ జిల్లాలోని రఘునాథ్‌పల్లి మండలం ఖిలాషాపూర్‌లోజన్మించారన్నారు. వారు ఉమ్మడి వరంగల్ జిల్లావాసిగా గొప్పపేరు ప్రఖ్యాతులు పొందిన వారు అని, వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వారు కులవృత్తులను ప్రోత్సహించే వారని, వారు మహనీయులు గొప్పపేరు తెచ్చుకున్నారని, వారిని మనం అందరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అలాగే వారు గౌడవృత్తితో జీవనోపాధి పొందుతూ తన దైన శైలిలో గెరిల్లా సైన్యాన్ని తయారు చేసి దేశ రక్షణకు పాటుపడ్డారని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీవత్స, డిఆర్‌డీవో పిడి సంపత్‌రావు, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని రహదారులకు మహర్దశ..

రూ.18.45 కోట్ల నిధులు మంజూరు : ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-సంగెం

మండలంలో పలు గ్రామాలకు అనుసంధానంగా ఉండే 6 రహదాలకు రూ.18కోట్లు 45 లక్షలనిధులు మంజూరు కావడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. వెంకటాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు పాల్గొనిమాట్లాడారు. అడగగానే నిధులు మంజూరుచేసిన సిఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రూ.4కోట్ల 65 లక్షలతో గవిచర్ల నుండి సంగెం వరకు వయా కొత్తగూడెం, రూ.4కోట్ల 80లక్షలతో లోహిత నుండి గోపనపల్లి వరకు, రూ.4కోట్ల 5లక్షలతో వంగరపల్లి పి.ఆర్. రోడ్డు నుండి ఊకల్ ఆర్అండ్‌బి రోడ్డు వరకు, రూ.3కోట్ల 50లక్షలతో సంగెం నుండి గవిచర్ల వరకు వయా కుంటపల్లి, రూ.1కోటి 5లక్షలతో జెడ్పీ రోడ్డు నుండి కాట్రపల్లి వయా వడ్డెరగూడెం, రూ.40లక్షలతో పిడబ్ల్యూడి రోడ్డు నుండి కుంటపల్లి వరకు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

రింకూస్ ప్రీమియం కార్ వరల్డ్ ప్రారంభం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ భీమారం రామారంలోని జీఎంఆర్ గార్డెన్ ఎదురుగా నూతనంగా నిర్వాహకులు దిలీప్ కుమార్‌గౌడ్ దీక్షిత దంపతులు ఏర్పాటు చేసిన రింకూస్ ప్రీమియం కార్‌వరల్డ్ ముఖ్య అతిథులుగా హాజరైన సదయ్యగౌడ్, లలిత, రింకురిబ్బన్ కట్‌చేసి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వాహకులు దిలీప్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ హనుమకొండ జిల్లా లోని కార్ వినియోగదారులు తమరింకూస్ ప్రీమియం కార్‌వరల్డ్‌ను సంప్రదించాలని కోరారు. ఓపెనింగ్ ఆఫర్‌గా ఒకసారి కార్ వాష్‌చేస్తే మరోసారి ఫ్రీ అన్నారు. తమ వద్ద వాషింగ్, డెంటింగ్,పెయింటింగ్, డెకార్స్, వీల్‌అలయిన్ మెంట్ తదితర సేవలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రంజిత్‌కుమార్, శ్రీనివాస్, విద్యాసాగర్, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని హన్మకొండ చౌరస్తా సిపి రెడ్డి కాంప్లెక్స్ లో రెడిన్ ల్యాబ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్ లింగమూర్తి హనుమకొండ పోలీస్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ లయన్ కె.సుభాష్, లయన్ ఆర్.రమణారెడ్డి, ప్రెసిడెంట్ లయన్ సయ్యద్ సర్వరాజుద్దీన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ లయన్ సయ్యద్ సర్వరాజుద్దీన్ మాట్లాడుతూ ఇంకొకరి ప్రాణదానం కోసం రక్తదానం చేయడం గొప్ప విషయమని రక్తదానం చేసిన దాతలను అభినందించారు నేటి యువత స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొని తల సేమియా వ్యాధికస్తుల సహాయార్థం రక్తదానం చేయాలని కోరినారు. హనుమకొండ పోలీస్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ తల సేమియా వ్యాధిగ్రస్తుల కొరకు రక్తదానం నిర్వహించడం చాలాగొప్ప విషయమని అభినందించారు.

కాంగ్రెస్ యూత్ ఆధ్వర్యంలో ఎస్సైకి సన్మానం

నవతెలంగాణ-మల్హర్ రావు

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల్లో చిక్కుకుపోయిన మండలంలోని కొయ్యూరు గ్రామ పంచాయతీపరిధిలోని పివి నగర్ కు చెందిన ఇద్దరు యువకులను ప్రాణాలకు తెగించి రక్షించినందుకు కొయ్యూరు ఎస్సై వడ్లకొండ.నరేష్ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా సీఎం కేసీఆర్ చేతుల మీదుగా స్పెషల్ అవార్డు అందుకున్నందుకున్న సందర్భంగా శుక్రవారం మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో కొయ్యూరు పోలీస్ స్టేషన్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వళ్లెంకుంట సర్పంచ్ శనిగరం రమేష్, కాంగ్రెస్ యూత్ నాయకులు మేనం శ్రీనివాస్, వేల్పుల రవి పాల్గొన్నారు.

గారెపల్లి లో వీధిలైట్లు వెలుగక ఇక్కట్లు

నవతెలంగాణ-కాటారం

మండల కేంద్రంలోని గారెపల్లి వ్యాపార కూడలిలో వీధిలైట్లు వెలుగక ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. విషపురుగులు పాములు తేళ్లు ఇంటి పరిసరాలలో సంచరిస్తుండడం వల్ల ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది. గత ఆరు నెలల నుంచి కాటారం గ్రామపంచాయతీ వీధిలైట్లను ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొట్టే శ్రీహరి విమర్శించారు. ప్రజల సంక్షేమం, అభివద్ధి కోసం పాటుపడాల్సిన సర్పంచి ఆ దిశగా పనిచేయడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రజల అవసరాలను తీర్చడానికి గ్రామపంచాయతీ కషి చేయాలని, వీధిలైట్లను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

అత్యాచారనికి పాల్పడ్డ దోషులను శిక్షించాలి



నవతెలంగాణ-మల్హర్ రావు

పేద్దపల్లి జిల్లాలోని అప్పన్నపేట శివారులో మధ్యప్రదేశ్ కు చెందిన మైనర్ బాలికపై సామూహిక హత్యాచారానికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ హెచ్ ఆర్సీ) మానవ హక్కుల మండలి మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు ముడుతనపల్లి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రమైన తాడిచెర్ల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు మహిళల భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన ఇలాంటి ఘటనలు అగడంలేదని,ప్రభుత్వాలు చట్టాలను కఠినంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఉపాధి కోసం వలస కూలీలగా వచ్చిన మధ్యప్రదేశ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలన్నారు.సామూహిక హత్యాచార ఘటనలో దోషులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్సీ మండల ఉపాధ్యక్షుడు బండి సుధాకర్, సభ్యుడు చొప్పరి రాజయ్య పాల్గొన్నారు.

నాలుగు రోజులుగా నాగవీధిలో శానిటేషన్ పనులు

ఇంటింటికి వెళ్లి రక్త నమోనాలు సేకరిస్తున్న వైద్య సిబ్బంది



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని నాగ వీధి ఫైడ్వన్ కాలనీలో గత నాలుగు రోజులుగా శానిటేషన్ పనులు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి క్లోరోనైజేషన్ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి రక్త నమూనాలను సేకరించి పరీక్షలు చేస్తున్నారు. శుక్రవారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. నాలుగు రోజుల క్రితం నాగవీధిలో డెంగ్యూ కేసులు నమోదు అని నవ తెలంగాణ పత్రికలో ప్రచురణ కాగా జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీరామ్ ను మందలించడంతో ఆయన హుటాహుటిన మండల కేంద్రానికి వచ్చి శానిటేషన్ పనులు హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. గత నాలుగు రోజులుగా నాగ వీధిలో బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ దోమల మందు పిచికారి చేస్తూ క్లోరోనేషన్ చేస్తున్నారు. గత నాలుగు రోజుల నుండి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కొమురయ్య ఆధ్వర్యంలో ప్రజల రక్త నమూనాలను సేకరించి పరీక్షలు చేపిస్తున్నా రూ. అదేవిధంగా నీరు నిల్వ ఉన్నచోట చెత్త చెదారం లేకుండా చేస్తున్నారు. స్వయంగా వైద్య సిబ్బంది క్లోరో నేషన్ చేస్తున్నారు. దీనికి తోడు గ్రామపంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు ఆ వీధిలో చెత్త చెదారం తీసివేసి ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ ఈగలు దోమలు వాలకుండా శుభ్రం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి విజేందర్. ఇంచార్జ్ ఈవో పి ఆర్ డి హరిచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో శానిటేషన్ పనులు చురుకుగా సాగుతున్నాయి. డిపిఓ ఆశాలత ఎప్పటి కప్పుడు పర్యవేక్షించుండడంతో శానిటేషన్ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల కేంద్రం లోని యస్ సి బాలికల హాస్టల్ లోశుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి అందరి విద్యార్థి ని లను పరిక్షించి వివిధ వైద్య పరీక్షల అనంతరం పదిహేను మందికి రక్త నమూనా లుసేకరించి మందులు పంపిణీ చేయటం జరిగింది అదేవిదంగా వివిధ వ్యాధుల పట్ల అవగాహనా కలిపించి శానిటేషన్ పరీక్షించి,హెల్త్ ఎడ్యుకేషన్ చేయటం జరిగింది ఈ మెడికల్ క్యాంపు లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత, డాక్టర్ గీత హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్,ఏ ఎన్ యం హేమలత,వార్డెన్ తిరుపతమ్మ డి ఇ ఓ వెంకటేష్, ఆశా వర్కర్స్ శైలజ, మాధవి, రుద్ర ,మల్లేశ్వరి విద్యార్థినులు పాల్గొన్నారు.

మహిళా సమైక్య మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్మహిళా సమాఖ్య మండల కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్ష,కార్యదర్శులుగా గోలి లావణ్య,చింతల.సుజాత లు ఎన్నికయ్యారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్ లో ఎన్ఎఫ్ఐడబ్ల్యు భారత జాతీయ మహిళా సమాఖ్య మండల మహాసభలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నట్లు ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కోరిమి.సుగుణ తెలిపారు.ఎన్ఎఫ్ఐడబ్ల్యు భూపాలపల్లి మండల అధ్యక్షురాలుగా గోలి. లావణ్య,కార్యదర్శిగా చింతల, సుజాత ను ఎన్నుకోవడం జరిగిందన్నారు. వారితోపాటు ఆఫీస్ బేరర్స్ గా గొట్టే.సుమలత,సాధా. మహేశ్వరి,కొండేటి.జ్యోతి లను ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నుకోబడిన ఎన్ఎఫ్ఐడబ్ల్యు అధ్యక్ష కార్యదర్శులు గోలి.లావణ్య, చింతల.సుజాత లు మాట్లాడుతూ మాపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతల అప్పజెప్పిన ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా కమిటీకి,సిపిఐ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.ఎన్ఎఫ్ఐడబ్ల్యు బలోపేతానికి కషి చేస్తామని హామీ ఇచ్చారు.

25న యాదవ యుద్ధభేరి సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ఈనెల 25నతేదీనహైదరాబాదులో నిర్వహించేయాదవ యుద్ధభేరివిజయవంతం చేయాలని మహదేవ్‌పూర్ మండల యూత్ అధ్యక్షులుపిడుగు బాపు యాదవ్ మరియు గౌరవ అధ్యక్షులు కాట్రేవుల లచ్చన్న యాదవ్ శుక్రవారంప్రకటనలో పేర్కొన్నారుజనాభా ప్రాతిపదినజనాభా ప్రాతిపదికన రాజకీయ పార్టీలులు యాదవలుదవ ఉపకులాలకు ఉప కులాలువచ్చే అసెంబ్లీపార్లమెంట్లు సీట్లు ఇవ్వాలనిమండలంలోని మండలంలోనిఅన్ని గ్రామాల యాదవ సంఘం నాయకులుఈ యుద్ధభేరి సమావేశానికి సమావేశానికివిజయవంతం చేయాలని కోరారు.

మృతుని కుటుంబానికి పరామర్శ.. ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన రెడ్డిపెళ్లి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం జరిగింది వారి కుటుంబ పరిస్థితి తెలుసుకొని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి శుక్రవారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబని పరామర్శించి వారికీ 3000 వేల రూపాయల ఆర్థిక సాయం చేసి మరియు రైస్ బ్యాగ్ ఇవ్వడం జరిగింది అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంబరతి పోచన్న అలాగే,మహాదేవపూర్ మండల్ ఇన్చార్జ్ అన్కారి అశోక్, అన్నారం కరోబార్ వెన్నూరి రవీందర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ చింతకింది రాజు, ఫోటోగ్రాఫర్ బల్ల సంపత్, తది ఇతర సభ్యులు పాల్గొన్నారు.



అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా సత్వర చర్యలు

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ- ములుగు

అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి తెలంగాణకు హరితహారం, గహలక్ష్మి , ఇంటి పట్టాల పంపిణీ, జీఓ 59, నోటరి భూముల క్రమబద్ధీకరణ, బీసి, మైనారిటీ లకు లక్ష ఆర్థిక సహాయం, గొర్రెల పంపిణీ, కారుణ్య నియామకాలు వంటి పలు అంశాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. వేణు గోపాల్ తో కలసి కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులతో సమీక్షిస్తూ, స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 26న కోటి మొక్కలు నాటేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని,మన జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తింపు, గుంతల తవ్వకం చేపట్టాలని అన్నారు. జిల్లాలో సంపద వనాల లక్ష్యాలు, తెలంగాణకు హరితహారం లక్ష్యాలను ఆగస్టు 26 నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో గొర్రెల యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, గొర్రెల కొనుగోలు, లబ్దిదారులకు పంపిణీ, గొర్రెలకు బీమా సౌకర్యం కల్పన, తదితర అంశాలు పకడ్బందీగా జరగాలని కలెక్టర్ తెలిపారు. బీసి కులవత్తుల ఆర్థిక సహాయం సంబంధించి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మైనారిటీలకు ఆర్థిక సహాయం సంబంధించి మన జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం లబ్దిదారుల ఎంపిక చేసి సహాయం అందించాలని కలెక్టర్ సూచించారు. గహలక్ష్మి పథకం క్రింద వచ్చిన దరఖాస్తుల క్షేత్రస్థాయి ధవీకరణ నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులను ఎంపిక చేసి లబ్దిదారుల జాబితా తయారు చేసి ఆమోదం తీసుకొని మంజూరు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ నాగ పద్మజా, డిపిఓ వెంకయ్య, డివిఏహెచ్ ఓ విజయ భాస్కర్, బిసి డేవలప్మెంట్ ఆఫీసర్ లక్ష్మణ్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జర్సన్ కుమార్, కలెక్టరేట్ ఏఓ ప్రసాద్, సూపర్ ఇండెంట్ రాజ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



సర్వాయి పాపన్న సేవలు చిరస్మరణీయం



కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

సర్వాయి పాపన్న సేవలు చిరస్మనీయమని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సర్వాయి పాపన్న 373 వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ సర్వాయి పాపన్న చరిత్ర 400 సవత్సరాల క్రితం తన చుట్టూ జరుగుతున్న అన్యాయాలను పెత్తందారి వ్యవస్థను అణిచివేసి పేద ప్రజల పక్షాన నిలబడ్డ ఒక మహావీరుడని ఆ వీరుని జయంతి జిల్లాలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో మహనీయుల పుట్టినరోజులు మరియు వర్ధంతి సభలను తూచా తప్పకుండా అందరం కలిసి వైభవంగా జరుపుకుంటున్నాం కాబట్టి రాబోయే రోజుల్లో భూపాలపల్లి పట్టణంలో సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసి గౌడ కులస్తులకు కమ్యూనిటీ భవనం నిర్మించి సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకునేలా కషి చేస్తానని ఈ కార్యక్రమానికి విచ్చేసిన గౌడ కులస్తులకు మరియు ఇతర కుల సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారని జిల్లా కలెక్టర్ అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ రమాదేవి, బీసీ డెవలప్మెంట్ అధికారిని శైలజ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు





నవతెలంగాణ-కాటారం

కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి గౌడ్ సంఘం నాయకులు డీఎస్పీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. . ఈ కార్యక్రమంలో బీఎస్పీ మంథని నియోజకవర్గ అధ్యక్షులు రామిల్ల రాకేష్, కల్లుగీత రాష్ట్ర కార్యదర్శి మారుగోని శంకర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు అరిగెల వెంకటరాజం గౌడ్, బుర్ర లక్ష్మయ్య గౌడ్, తాటిబాబు గౌడ్, బొడ్డు రాజబాబు, ఎండి మౌలానా, బీరెల్లి మహేష్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి:మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి వేడుకలను గౌడ సంఘాల జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా స్థానిక సర్పంచ్ మోటె ధర్మారావు ముఖ్య అతిథిగా హాజరై సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బత్తిని నరసింహారావులు, బత్తిని శంకరయ్య, బత్తిని స్వామి, నాగపూరి వెంకటస్వామి, వడ్లకొండ అశోక్, దుర్గం అశోక్, వడ్లకొండ పవన్, వడ్లకొండ రవి, వేముల రమేష్, వేముల సత్యం తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి:రాచరికపు వ్యవస్థ నీడలో జమీందార్లు, జాగీర్దారుల ఆరాచకాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న అని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పులి చిన్న నరసయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కాటాపూర్ గ్రామంలో కార్మిక సంఘం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, 373 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎ. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులి పెద్ద నరసయ్య గౌడ్, తెలంగాణ కలుగీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు బెల్లంకొండ రోశయ గౌడ్, ముస్తాదరు గడ్డం శ్రీధర్ గౌడ్, గండు సదయ్య గౌడ్, యూత్ నాయకులు బెల్లంకొండ నరేష్, తడక సాయి, హరీష్, గడ్డం మొగిలి,బొలగం శ్రీను, బొనగాని శ్రీను, పులి రాజు, ఓడ రంజిత్, ఊరుకొండ స్వామి, వడ్లకొండ నరసయ్య, రంగు లాలయ్య, గట్టు రాజు, గణేష్ తదితర గీత కార్మిక నాయకులు పాల్గొన్నారు.

గోవిందరావు పేట:

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తామని కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పసర గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి కార్యక్రమం గీత కార్మిక సహకార సంఘం (ప్రస్రా రాంపూర్)సోసైటీ అధ్యక్షులు జక్కు రాజు గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా హాజరై న బుర్ర శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడుతు నిర్బంధాలకు వివిధ రకాల పన్నుల కు వెట్టిచాకిరీ విముక్తి కోసం సర్వాయి పాపన్న 12 మంది తో యుద్ధం తయారు చేసి 12000 వేల మంది తో సైన్యం ఏర్పాటు చేసి కోని గోల్కొండ కోటపై జెండా ఎగురా వేసిన యుద్ధ వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు.. గత 15 సంవత్సరాలనుండి అధికారికంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి అధికారికంగా జరుపాలని కిలాషాపూర్ లో కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బస్సు యాత్ర లు చేయడం జరిగిందని అన్నారు.. ప్రభుత్వం అధికారికంగా జయంతి రోజు సెలవు ప్రకటించాలని. జనగామ జిల్లా కు సర్వాయి పాపన్న జిల్లా గా నామకరణం చేయాలనీ డిమాండ్ చేశారు. కల్లు గీత కార్మికుల హక్కుల కోసం సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో. జిల్లా నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్. బూర సురేందర్ గౌడ్ మండలనాయకులు బుర్ర వేణు గౌడ్. బొమ్మగాని రమేష్ గౌడ్. బొమ్మగాని జానీ గౌడ్. బొమ్మగాని శోభన్ గౌడ్ .జక్కు మొగిలి గౌడ్ జక్కు బిక్షపతి గౌడ్. జక్కు మల్లేష్ గౌడ్. జక్కు రణధీప్ గౌడ్. పూజారి నర్సయ్య గౌడ్. చిదిరాల నాగయ్య గౌడ్. పూజారి సారంగం గౌడ్. కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్.బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్ షణ్ముఖ్ గౌడ్ పూజారి విజయ్ గౌడ్ శ్రీను గౌడ్ తదితరులు 30 మంది గీత కార్మికులు పాల్గొన్నారు

గోవిందరావు పేట:బహుజన ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని చల్వాయి గౌడ సంఘం అధ్యక్షులు మాచర్ల ఎలేంద్రం అన్నారు. శుక్రవారం మండలంలోని చల్వాయి గ్రామ కళ్ళు మండవలో సర్దార్ సర్వాయి పాపన్న 373 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎలేంద్రం మాట్లాడుతూ మేము నివసిస్తున్న ప్రాంతం 1/70 యాక్టు ఉన్నందున మా ఏజెన్సీ ప్రాంతంలో సొసైటీ(గీత కార్మికుల లైసెన్సు) ఇవ్వడం లేదు మరియు మా గీత కార్మికులకు ప్రమాద బీమా ఇవ్వడం లేదు 50 సంవత్సరాల నిండిన గౌడ కార్మికులకు పింఛను ఇవ్వడం లేదు మా సమస్యలు తక్షణమే పరిగినములోకి తీసుకొని మా సంఘం తరఫున మాకు న్యాయం చేయగలరని ప్రభుత్వానికి చాలాసార్లు విన్నవించుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అన్నపురం సదయ్య గౌడ్ అచ్చ గాని సారయ్య గౌడ్ బోనగాని సారయ్య గౌడ్ గోపగాని ఐలయ్య గౌడ్ మునిగాల సదయ్య గౌడ్ మద్దెల ఐలయ్య గౌడ్ బుడిగె ముత్తయ్య గౌడు బుడిగె రఘువీర్ గౌడ్ మాచర్ల రమేష్ గౌడ్ ఏడుకొండల రాముడు గౌడ్ బోనా గాని చింటూ చల్వై రైతు కో ఆర్డినేటర్ బొల్లం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల:సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పయనించాలని గౌడ సంఘం మండల అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతిని గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుర్రపు తిరుపతి, తడుక సుధాకర్, ప్రధాన కార్యదర్శి బుర్ర రమేష్, జిల్లా నాయకులు గాజర్ల మల్లేష్, బుర్ర రఘు, బొమ్మ శంకర్, బుర్ర చక్రపాణి, బుర్ర రాజు, బాలవేని తిరుపతి, ఉమ్మగాని సత్యనారాయణ, కొత్తకొండ సదానందం తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం:మంథని లో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి ని పురస్కరించుకుని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించిన మహాముత్తారం మండలం ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్, కోర్లకుంట సర్పంచ్ ముక్కెర నవీన్ గౌడ్, మండల రైతు బంధు అధ్యక్షులుమార్క రాము గౌడ్ అనంతరం గౌడ సోదరులను సన్మానించి న పెద్ద పెల్లి జిల్లా పరిషత్ చైర్మెన్ పుట్ట మ దూకర్ ఈ కార్య క్రమం లో భూపాల పల్లి జిల్లా పరిషత్ చైర్మెన్ జక్కు శ్రీ హర్శిని, వేగొలం శంకర్ గౌడ్, గౌడ సోదరులు మరియుప్రజలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలంలోని జీవంతారావుపల్లి గ్రామానికి చెందిన 10 టీవీ రిపోర్టర్ శరత్ తండ్రి ముకులోత్ సమ్మయ్య ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క శుక్రవారం పరామర్శించిఆయన చిత్ర పటం వద్ద నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దేవ్ సింగ్నానిక సర్పంచ్ రత్నం భద్రయ్యయూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వంశీ కష్ణ తో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సంస్థలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సంస్థలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ కోరారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నరేష్, అంజి, స్వామి, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకాలు చేపట్టాలి

కాకి అశోక్ ను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నేతలు



నవతెలంగాణ-ములుగు

ఐసిడిఎస్ అయామ్మ, పంతులమ్మల మరణాంతరం శాశ్వతిక పద్ధతిలో కారుణ్య నియామకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎకు శంకర్,ఎంఈఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్, సమన్వయకర్త నెమలి నర్సయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐసిడిఎస్ శాఖలో కిందిస్థాయి ఉద్యోగుల లో వారసత్వ ఉద్యోగ హక్కును కల్పించాలని, ములుగు జిల్లా కేంద్రంలో సమగ్ర చిన్న పిల్లల అభివద్ధి శాఖలో గత ఎన్నో ఏళ్లుగా విధి నిర్వహణ చేస్తున్నటువంటి అంగన్ వాడి ఆయాలకు పంతులమ్మలకు వారి అకస్మాత్తుగా విధి నిర్వహణలో చనిపోయి ఉంటే వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.అదే పద్ధతిలో ఈ పథకమే కేంద్ర ప్రభుత్వ పథకం కాబట్టి కేంద్ర ప్రభుత్వ సవరణలు లో భాగంగా గతంలో ఉన్న చట్టాలు జీవోలను అనుసరించి వారి కుటుంబంలో ఎలాంటి షరతులు లేకుండా ప్రతి చనిపోయిన ఉద్యోగులకు ఐసిడిఎస్ శాఖలో టీచర్లు, అయాలకు వారి మరణాంతరం ఉద్యోగం చేపట్టాలని, ఉద్యోగంతో పాటు వారి దహన ఖర్చులకు ప్రభుత్వమే గతంలో 30 వేల రూపాయలు ఇస్తామని చెప్పి అమలు కాకపోవడం బాధాకరముతో పాటు ప్రభుత్వాలు మోసగించడమేనని నెమలి నర్సయ్య మాదిగ ఆవేదన వ్యక్తంచేశారు.మాదిగ దండోరా అనుబంధ సంఘమైన మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ జాతీయ నాయకుడు కాకి అశోక్ మాదిగ మాతమూర్తి కాకి లక్ష్మమ్మ అకాల మరణాన్ని చింతిస్తూ ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్పును కల్పించినారు. ఎమ్మార్పీఎస్,మహాజన సోషలిస్ట్ పార్టీ,నాయకులు మాదిగ రిజర్వేష న్ పోరాట సమితి ములుగు జిల్లా కన్వీనర్ పుల్లూరి కర్ణాకర్ మాదిగ, ములుగు మండల ఇంచార్జ్ కన్వీనర్, కనకం దేవదాస్ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ ములుగు టౌన్ అధ్యక్షులు మండల కో ఇంచార్జ్ మరాఠీ రవీందర్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉద్యోగుల విభాగం జిల్లా ఇంచార్జ్ బొచ్చు శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-ములుగు (కన్నాయిగూడెం)

కన్నాయిగూడెం మండలంలో భారీ వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని గ్రామీణ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కన్నాయిగూడెం పీహెచ్సీ వైద్యాధికారి మౌనిక అన్నారు. శుక్రవారం మండలంలోని రాజన్నపేట గ్రామంపంచాయతీ పరిధిలోని గంగూడెంలో వైద్య శిబిరం నిర్వహించారు. భారీ వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ టైఫాయిడ్ జ్వరాలు వచ్చే అవకాశం ఉందని పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఫ్రై డే, డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. దోమల లార్వా వద్దిచెందకుండా నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేపించడం జరిగింది. పాత కుండలు, డ్రంబుల్లో ఉన్న నీటిని స్థానిక ఆశా వర్కర్లతో కలిసి తొలగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా రక్త, మూత్ర పరీక్షలు చేపించుకోవాలని అన్నారు.కన్నాయిగూడెం పీహెచ్సీలో డెంగ్యూ, మలేరియా, రక్త పరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.గ్రామంలో ఉన్న 50మందికి మందులు పంపిణీ చేశారు. అలాగే 15 మందికి మలేరియా పరీక్షలు నిర్వహించగా అందరికి నెగటివ్ రావడం జరిగిందని, ఐదుగురికి డెంగ్యూ పరీక్షలు నిర్వహించగా అందరికి నెగటివ్ రావడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు

అకాల వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-తాడ్వాయి

రానున్న 24 గంటల్లో ఏజెన్సీలో వర్షాలు విపరీతంగా కురిసే అవకాశాలు ఉన్నాయని మేడారం జంపన్న వాగు పొడవునా పరిసర ప్రాంతాల గ్రామాలైన గోనెపల్లి, వెంగళపురం, నార్లాపురం, పడిగాపురం, ఎల్బాక, కొత్తూరు, ఊరట్టం, కన్నెపల్లి, కాల్వపల్లి గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు వహించాలని తాడ్వాయి ఎస్సై ఓంకార్ యాదవ్ కోరారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ జంపన్న వాగు ఉదతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున, అటు వైపు వెళ్లే వ్యవసాయ కూలీలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాహనదారులు, రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌లు చిన్న పిల్లలు ముట్టుకోకుండా చూడాలని సూచించారు. ప్రయాణ సమయంలో రోడ్లు,వంతెనలు తెగిపోయినా రాకపోకలకు ఆటంకాలు ఎదురైతే పోలీస్ అధికారులకు తెలపాలని కోరారు. చెరువులు, వాగులు, కుంటలు నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహించినప్పుడు వాటిని దాటే సాహసం చేయరాదన్నారు.

పలు కుటుంబాలకు సీఎన్ఆర్ చేయూత

నవతెలంగాణ-మల్హర్ రావు

మండలంలోని కొయ్యూరు గ్రామ వార్డ్ సభ్యులు గొట్టం లక్ష్మి నారాయణ-రాణీ గార్ల కుమార్తె శాన్వీక పుట్టినరోజు,ఎడ్లపల్లి గ్రామంలో తోట సమ్మయ్య-సమ్మక్క గార్ల కుమారుడు దేవేందర్-నవ్య రిసెప్షన్ వేడుకల్లో కాటారం పిఏసిఎస్ చైర్మన్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించి ఆర్థిక సహాయం అందజేసి చేయుతనిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దుర్గం మల్లయ్య డైరెక్టర్ సమ్మిరెడ్డి, మల్లేష్ యాదవ్, సారయ్య రమేష్, శ్రీశైలం, రాజేష్,రాము, సాయి రెడ్డి పాల్గొన్నారు.

గద్దర్ పాటలు సజీవంగా ఉంటాయి



నవతెలంగాణ- భూపాలపల్లి

సమాజంలో దోపిడీ, వివక్ష ఉన్నంత వరకు ప్రజానౌక గద్దర్ పాడిన పాటలు సజీవంగానే ఉంటాయని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్ లో గద్దరన్న సంస్మరణ సభ నిర్వహణ కమిటీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యంలో ప్రజానౌక గద్దర్ సంస్మరణ సభ ను నిర్వహించారు. కాగా, కమిటీ ఆహ్వానం మేరకు ఈ సభలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులతో కలిసి గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.అంతకు ముందు నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం నుండి సంస్మరణ సభ వరకు డప్పు చప్పుళ్ళతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో అయిత ప్రకాష్ రెడ్డి ఇతర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి గండ్ర సత్యనారాయణ రావు ర్యాలీలో పాల్గొన్నారు.ర్యాలీ మధ్యలో ప్రొఫెసర్ జయశంకర్ సార్, డాక్టర్ బీ. ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం సభలో ఏర్పాటు చేసిన గద్దర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలు వేసి ఘన నివాళులు అర్పించారు.కొద్దిసేపు మౌనం పాటించారు.అనంతరం జీఎస్సార్ మాట్లాడుతూ..ప్రజా యుద్ధనౌకగా పేరొందిన గద్దర్, పీపుల్స్ వార్ అనంతరం తెలంగాణ ఉద్యమాల్లో తన గళంతో కోట్లాది మంది ప్రజలను ఉత్తేజపటిచారని గుర్తు చేశారు. పేదింట్లో పుట్టిన గద్దర్ ప్రజల మనిషిగా ఎదిగి అందరి గుండెల్లో స్థానాన్ని సంపాదించుకున్నారు అని జీఎస్సార్ కొనియాడారు.

రెండవ ఏఎన్ఎంలను బేషరతుగా పర్మినెంట్ చేయాలి



నవతెలంగాణ-ములుగు

వైద్య ఆరోగ్యశాఖలో గత 20 సంవత్సరాల నుండి కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను బేషరతుగా రెగ్యులర్ చేయాలని లేనిచో ఆందోళన పోరాటాలు ఉదతం చేస్తామని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యాదా నాయక్ డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన సెకండ్ ఏఎన్ఎం ల సమ్మె నాలుగవ రోజు సమ్మె శిభీరాన్ని సందర్శించి యాద నాయక్ మాట్లాడుతూ కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు గత రెండు దశాబ్దాలుగా రెగ్యులర్ కాకుండ,సమాన పనికి సమాన వేతనం అమలు కాకుండ,ఇతర అన్ని సమస్యలు పరిష్కారం కాకుండ నిర్లక్ష్యానికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 1520 ఏఎన్ఎం పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తూ రాత పరీక్ష రాయాలని, ఇంగ్లీషులో పరీక్ష ఉంటుందని,49 సంవత్సరాలు దాటిన వారికి అవకాశం కల్పించకుండ నిబంధనలు పెట్టడం అత్యంత అన్యాయం,ఈ నోటిఫికేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బేషరతుగా రద్దు చేసి కాంట్రాక్టు ఏ ఎన్ ఎం లందరినీ యధావిధిగా "రెగ్యులర్" చేయాలని డిమాండ్ చేశారు, జూలై 31వ తేదీన కమిషనర్ కి,ప్రిన్సిపల్ సెక్రెటరీ కి, ఇతర అధికారులందరికి వినతి పత్రాలు సమర్పించామని అధికారులు,ప్రభుత్వం వెంటనే జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలని అన్నారు.మా న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మెను కొనసాగిస్తామని తేల్చి చెప్పారు,రాబోవు రోజుల్లో ఈ సమ్మెకు యూనియన్లకు అతీతంగా వైద్య ఆరోగ్య శాఖలోని అన్ని ట్రేడ్ యూనియన్లు, వివిధ ప్రజా సంఘాలు మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో కల్లు గీత కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్, ప్రజా సంఘాల జెఏసి నాయకులు ముంజలా భిక్షపతి మద్దత్తు తెలిపారు. ఏఎన్ఎం లు మంజుల, జమున రాణి, తిరుమల, ఉషా, భాగ్య, సీత, లలిత, నర్సమ్మ, రమ, సమ్మమ్మ సులోచన, శ్రీలత, సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఐ ఓట్ ఫర్ షూర్ టి షర్టులను ఆవిష్కరించిన కలెక్టర్ ఎస్పీ



నవతెలంగాణ- ములుగు

జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 19న (నేడు) ఉదయం 6 గంటలకు జిల్లా కేంద్రంలో ఐ ఓట్ ఫర్ షఉర్ అనే నినాదంతో నిర్వహించనున్న 5కె రన్ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి గౌస్ ఆలం తో కలసి ఐ ఓటు ఫర్ షఉర్ అనే నినాదంతో ముద్రించిన టి షర్ట్ లను శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆగస్టు 19న జిల్లా కేంద్రంలో 5కే రన్ ఓటు ప్రాముఖ్యత పై అవగాహన నిమిత్తం జిల్లా కేంద్రం లోని బస్ స్టాండ్ సర్కిల్ నుండి గటమ్మ దేవాలయం వద్ద ఉన్న ప్రభుత్వ అతిథి గహం, జూనియర్ కళాశాల వరకు ఐ ఓట్ ఫర్ షఉర్ అనే నినాదంతో నిర్వహించనున్న 5కె రన్ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, అన్ని శాఖల అధికారులు, యువత, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమములో డిఆర్ఓ కె సత్యపాల్ రెడ్డి, కలెక్టరేట్ ఇంచార్జి ఏఓ ప్రసాద్, డిపిఆర్ఓ రఫీక్, ములుగు తహశీల్దార్ ఎన్ విజయ భాస్కర్, కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ రాజ్ ప్రకాష్, ఎన్నికల సెక్షన్ డీటీ విజయ్ కుమార్, అనీజ్ ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



నవతెలంగాణ-ములుగు

జిల్లా కేంద్రంలోని బీసీ భవనంలో సర్దార్ సర్వాయి పాపన్న 373 వా జయంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం బీసీ సంక్షేమ అధికారి లక్ష్మణ్ అధ్యక్షతన జరుగగా ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ హాజరై సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈసందర్భంగా గౌడ సంఘం జేఏసీ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్, జిల్లా గౌడ జేఏసీ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న మా గౌడ జాతి ముద్దుబిడ్డ బహుజనుల ముద్దుబిడ్డ అన్ని వర్గాల ప్రజల కోసం 12 మందితో ఉద్యమం ప్రారంభించి 12,000 మందితో సైన్యాన్ని ఏర్పరచుకొని గోల్కొండ కోటపై విజయ జెండా ఎగరవేసిన మహోన్నత మైన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న చిన్నతనంలో గొర్ల కాపరిగా యుక్త వయసులో గీత వత్తి చేతబట్టి నారు తల్లి సర్వమ్మ తండ్రి ధర్మన్న వీరికి ఒకరే కుమారుడు సర్దార్ సర్వాయి పాపన్న గావురాల కుమారుడు చిన్నతనంలోనే తండ్రి మరణించి నారు తల్లి సర్వమ్మ సర్దార్ సర్వాయి పాపన్నను పెంచి పోషించినది ఇక నేను తాళ్లు ఎక్కలేను అని చెప్పి సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా భూస్వాములకు పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా ఉద్యమం నిర్వహించిన మహోన్నతమైన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న అతను ముస్లిం అమ్మాయిని ఆదర్శ వివాహం చేసుకున్నాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు ఎం మొండయ్య గౌడ్ , గౌడ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శ ముసినే పెల్లి కుమార్ గౌడ్, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గుండెబోయిన బిక్షపతి గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గుల్ల గట్టు సంజీవ, జంగాలపల్లి గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, పంజాల తిరుపతి గౌడ్ ,గుండె బోయిన శ్రీధర్ గౌడ్, మోడం శివ శంకర్ గౌడ్, గుడికి బిక్షపతి గౌడ్, ఆనందం గౌడ్ తదితరులు పాల్గొని సభ ప్రారంభం ముందు గౌడ అమరవీరులకు జోహార్లు అర్పించి గౌడ అమరవీరులకు రెండు నిమిషాలు మనం పాటించి, సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

గిరిజన వర్గీకరణ రేవంత్ రెడ్డి మతి స్థిమితం లేని ఆలోచన



నవతెలంగాణ - ములుగు

జిల్లా కేంద్రంలో సామాజిక లంబాడా న్యాయ వేదిక జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్యుల సమావేశం నిర్వహించి పోరిక శామల్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సామాజిక లంబాడీ న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు అజ్మీరా మంజి నాయక్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మతిస్థిమితం లేని మాటలు గిరిజనుల మధ్య ఐక్యతను దెబ్బ తీయాలని చూడడం దుర్మార్గమైన ఆలోచన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే ఆదివాసీలకు గిరిజనులకు మధ్య ఏజెన్సీ నాన్ ఏజెన్సీ ప్రజలమధ్య కొంత మంది నాయకులు వివక్షతో కూడిన మాటలతో గిరిజనుల మధ్య ఐక్యతను అగాధాన్ని పెంచుతూ కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారు. గిరిజనుల ఐక్యత రేవంత్ రెడ్డి నచ్చక వారి ఎదుగుదలను ఓర్వ లేక పోవడం బాధాకరమని, కాంగ్రెస్ పార్టీ దళిత గిరిజనుల అభివద్ధి కోసం వారికి ప్రత్యేక సదుపాయాలు ఉపాధి అవకాశాలు బాంక్ లను జాతీయ కరణ చేసి దళిత గిరిజనులకు ప్రత్యేక పీట వేసిన ఇందిరా గాంధీ లాంటి వారు గిరిజనులకు దళితులకు ఎంతో న్యాయం చేశారన్నారు. గిరిజనుల ఐక్యత ను దెబ్బ తీయాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా మతి స్థిమితం లేని మాటలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోనికి వస్తే గిరిజన వర్గీకరణ చేస్తామని ప్రకటించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో గిరిజనుల శ్రమ చెమట గిరిజనుల ప్రాణ త్యాగాలు ఉన్నాయి రేవంత్ రెడ్డి కి గిరిజన వర్గీకరణ అని మాట్లాడే అర్హత లేదు రేవంత్ రెడ్డి గిరిజనులకు క్షమాపణలు వెంటనే చెప్పాలి లేకుంటే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయాలని అజ్మీరా మంజీ నాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు కోరే రవి యాదవ్, సామాజిక రజక సంఘం జిల్లా అధ్యక్షులు గూడెల్లి ఓదెలు, ఒడ్డాల బుచ్చయ్య తది తరులు పాల్గొన్నారు.

మణిపూర్ అమానవీయ చర్యలను నిరసిస్తూ శాంతి ర్యాలీ



నవతెలంగాణ-గోవిందరావుపేట

మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీలపై జరుగుతున్న అమానవీయ చర్యలను నిరసిస్తూ శుక్రవారం మండల పాస్టర్ సంఘం మండల ప్రెసిడెంట్ అబ్రహం మరియు సిస్టర్ క్రిస్టియన్ కమ్యూనిటీ సభ్యులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి సిపిఎం పార్టీ, ప్రజాసంఘాలు,మహిళా (ఐద్వా) సంఘం, డి వై ఎఫ్ఐ నాయకుల సంఘీభావం తెలియ జేయడం జరిగింది. పెద్ద సంఖ్యతో సెయింట్ మేరీస్ స్కూలు ముందు నుంచి పసర చౌరస్తా వరకు పెద్ద ర్యాలీగా బయలుదేరి చౌరస్తాలో మత సామరస్యానికి మానవత్వ విలువలకి నిదర్శనంగా మానవహారం ప్రదర్శించారు తర్వాత మండల కేంద్రం గోవిందరావుపేటకు వెళ్లి అక్కడ కూడా చౌరస్తాలో మానవహారం ప్రదర్శించి ర్యాలీగాబయల్దేరి నినాదాలు చేస్తూ తాహసిల్దార్ ఆఫీస్ దగ్గరికి వెళ్లి మణిపూర్ గిరిజన మహిళలను రక్షించాలనీ, ఘటనా కారకులను వెంటనేకఠినంగాశిక్షించాలనిరాజ్యాంగాన్నిపరిరక్షించాలనే విషయాన్సారంగా తాహసిల్దార్ అల్లం రాజకుమార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సంఘీభావకార్యక్రమంలో సిపిఎంపార్టీ పొదిళ్ల చిట్టిబాబు, సిపిఎం పార్టీమండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి, అంబాల మురళి ముమ్మడి ఉపేంద్రాచారి పల్లపు రాజు, కారం రజిత, జిమ్మ జ్యోతి, మంచాల కవిత అరుణ్, సిరిపల్లె జీవన్ తదితరులు పాల్గొన్నారు

నెహ్రూ విగ్రహ పునర్నిర్మాణానికి రూ.25 వేల విరాళం

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని నెహ్రూ సెంటర్ లో మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ విగ్రహ పునర్నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, నేషనల్ మెడికల్ షాప్ యజమాని బానోత్ హతిరాం నాయక్ 25 వేల రూపాయల ను విరాళంగా శుక్రవారం విగ్రహ పునర్నిర్మాణ భూమి పూజ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు అందించారు. నెహ్రూ విగ్రహ పునర్నిర్మాణానికి విరాళం అందించిన హతిరాం ను కాంగ్రెస్ నాయకులు శాలువా ను కప్పి ఘనంగా సత్కరించారు.భూమి పూజ కార్యక్రమం లో జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్, నాయకులు జి.వెంకటరెడ్డి, జెన్నయ్య, టి.కష్ణ గౌడ్, బి.నాగేశ్వరావు,షంషాద్ బేగం, కుమార్ గౌడ్,వివిధ రాజకీయ పార్టీల నాయకులు కె.శ్రీనివాస్, జి.సక్రు,కె.ఈశ్వర్ లింగం, కృష్ణరెడ్డి,జి.మురళి తారక్ తదితరులు ఉన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన డిడి ఎర్రయ్య

నవతెలంగాణ-గార్ల

గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థుల లకు అందిస్తున్న ఉచిత విద్య, అన్ని రకాల సౌకర్యాలను సద్వినియోగం చేసుకోని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని టిడబ్ల్యూ డిడి మంకిడి.ఎర్రయ్య అన్నారు.మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల,వసతి గహాన్ని శుక్రవారం ఆకస్మికకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతప్తి వ్యక్తం చేశారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-ఎస్వీవోస్ కాలనీ

58వ డివిజన్ లోని రాఘవేంద్ర నగర్ కాలనీ ఫేస్1 లో సిసి రోడ్డు పనులకు శుక్రవారం తెలంగాణ జాగతి రాష్ట్ర ఉపాధ్యక్షులు దాస్యం విజయ్ భాస్కర్, గ్రేటర్ వరంగల్ 58వ డివిజన్ కార్పొరేటర్ ఇమ్మడి లోహిత రాజు పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చిన్న, మహిళాఅధ్యక్షురాలు విజయలక్ష్మి కాలనీ వాసులు, డివిజన్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ ప్రవేశాలకు ఆన్ లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వ ఐటీఐ కాజీపేట శిక్షణ సంస్థలో 2023-24 విద్య సంవత్సరంలో మిగిలి ఉన్న సీట్ల బర్తీ కోసం మూడవ విడత ప్రవేశాలు నేటి నుంచి ఈ నెల 30 వరకు అసక్తి గల విద్యార్థులు అన్ లైన్ లో దరఖా స్తు చేసుకోవాలని ప్రభుత్వ ఐటీఐ కాజీపేట ప్రిన్సి పల్ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ లైన్ లో సంబంధించిన సర్టిఫికెట్స్ ను పొందు పరిచా లని తెలిపారు.పదవ తరగతి మార్కులు, రిజర్వేషన్ ప్రాతిపదికన ఎంపిక చేస్తారని, ఆసక్తి గల అభ్యర్థులు http://itu.telangana.gov.in అన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎలక్ట్రికల్ 11, ఎలక్ట్రిక్ మెకానిక్ 18,ఫిట్టర్ 12 ,డ్రాఫ్ట్‌మెన్ సివిల్ 19, స్టెనో గ్రఫి షార్ట్ హ్యాండ్ 22,డ్రెస్ మేకింగ్ 33 ట్రేడ్ యొక్క ఖాళీ సీట్లు ఉన్నాయని ప్రిన్స్ పల్ పేర్కొన్నారు.

ఘనంగా సర్వాయిపాపన్న జయంతి వేడుకలు









నవతెలంగాణ-హసన్‌పర్తి

దోపడి పాలనపై ఉద్యమ పోరాటం చేసిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని జై గౌడ్ ఉద్యమ నాయకుడు కూనూరు రాకేష్‌గౌడ్ అన్నారు. మండలంలోని సిద్దాపూర్‌లో జై గౌడ్ ఉద్యమం యూత్ వింగ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి మాట్లాడారు. పాపన్న గౌడ్ తెలంగాణ ప్రాంతంలోని జనగామ జిల్లా ఖిల్లా షాపూర్ గ్రామంలో కల్లుగీత కుటుంబంలో జన్మించాడన్నారు. గ్రామాలలో స్థానిక దొరలు, జమీందారులు ప్రజలపై చేస్తున్న ఆగడాలను, దోపిడీ పాలనను అంతం చేస్తూ దొరల గడిలలో బందీలుగా ఉన్న అమాయక ప్రజలను విముక్తి చేశాడని బందీలుగా ఉన్న ప్రజలంతా పాపాన్నకు సైన్యముగా మారి దొరల గడియలను బద్దలను కొడుతూ అన్ని ప్రాంతాలలో దోపిడీ పాలనని అంతం చేశాడని తెలిపారు. పాపన్న రాజ్యంలో పేద ప్రజలకు భూ పంపిణీ జరిగిందని తెలుపుతు తొలి తెలుగు చక్రవర్తిగా ఏడున్నర నెలలు గోల్కొండ సామ్రాజ్యాన్ని పాలించినట్లు తెలిపారు. గోదావరి నది, కృష్ణా నది మధ్యనున్న ప్రాంతాన్ని 30 సం" రాలు పరిపాలించి 21 కోటలు కట్టించిన చక్రవర్తి సర్దార్ పాపన్న చరిత్ర ప్రపంచ ప్రసిద్ధి గాంచినదని లండన్‌లో ఉన్న కేంబ్రిడ్జ్ యునివర్సిటీ పాపన్న చరిత్రపై అధ్యయనం చేయించి పుస్తకాలు ముద్రించిందని. బ్రిటీష్ ప్రభుత్వం లండన్‌లోని విక్టోరియా అండ్ అల్బర్ట్ మ్యూజియంలో సర్దార్ పాపన్న మహారాజ్ శాశ్వత శిలావిగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దోపిడి పాలన విముక్తి కోసం ప్రాణాలర్పించిన పాపన్న మహారాజ్ చరిత్రని పాఠ్యాంశంగా చేర్చాలని, పాపన్న చిత్రపటాన్ని పార్లమెంటులో పెట్టాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ముంజ రాజు, బొడిగే వెంకటేష్, వల్లాల వినయ్, గడ్డమీది దిలీప్, బొడిగే అన్వేష్ పాల్గొన్నారు.

ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు వద్ద...

మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు వద్ద సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు ఎర్రగట్టుగుట్ట గౌడ సంఘం అధ్యక్షుడు మూల దేవేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నంది శ్రీనివాస్, మూల తిరుపతిగౌడ్, వల్లాల యుగందర్, నేరెళ్ల రాజేష్, కత్తెరశాల ప్రశాంత్, దాది మధుసూదన్, నేరెళ్ల సతీష్, వల్లాల యాదగిరి, కోతి కిరణ్, శ్రీకాంత్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మొఘల్ పాలకుల ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్యాన్ని స్థాపించిన యోధుడు, జమీందార్లు, జాగీర్దార్ల అరాచకాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన సామాన్యుడు చరిత్ర మరిచిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను సాధించాలని సొసైటీ చైర్మన్ గీత కార్మికుల జిల్లా నాయకుడు శ్రీపతి రవీందర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రం తో పాటు, అన్ని గ్రామాల్లో గౌడ కులస్తులుసర్దార్ సర్వాయి పాపన్న 373 జయంతి ఉత్సవాల ను, గౌడ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొడిశాల సమ్మయ్య, సర్పంచులు సాంబమూర్తి గౌడ్, ప్రమీల ప్రతాప్‌గౌడ్, గొడిశాల రవిగౌడ్, వెంకన్న గౌడ్, బత్తిని రవి గౌడ్, శ్రీపతి సదానందంగౌడ్, జనగాని లక్ష్మీ నారాయణ గౌడ్, ప్రభాకర్ గౌడ్, సురేష్ గౌడ్, గొడి శాల సుమన్‌గౌడ్, గొడిశాల విక్రంగౌడ్, ప్రదీప్ గౌడ్, గునిగంటి రమేష్ గౌడ్, రవి గౌడ్, అరవింద్ గౌడ్, రజనీకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : బహుజనులందరిని కలుపుకొని, బహుజన రాజ్యం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి ఉత్సవాలు శుక్రవారం మండలంలోని లక్ష్మీపురంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రేణుక ఎల్లమ్మ, కంఠమహేశ్వరస్వామి ఆలయంలో గ్రామ దేవగౌడ సభ్యులందరూ పూజలు నిర్వహించి సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్ర మంలో గౌడ సంఘం అధ్యక్షుడు కక్కెర్ల శరత్ గౌడ్, నాయకులు నాగపురి మల్ల య్య, బొమ్మ గాని మధుసూదన్, లక్ష్మణ్, దేశిని సదయ్య, రాంబాబు రవి నవీన్ రాజ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

నడికుడ : బహుజన విప్లవ వీరుడు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలు మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హన్మకొండ జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బుర్ర దేవేందర్‌గౌడ్ పాల్గొని సర్దార్‌సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటాని కి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా గౌడ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చిర్ర సారంగపాణిగౌడ్, తండ రమేష్ గౌడ్, బుర్ర రాజమౌళి, బుర్ర రామ్మూర్తి గౌడ్, తడక వేణు, పోశాల బిక్షపతి గౌడ్, బండి శ్రీనివాస్, జనగాం రాజు, గునిగంటి రామ్మూర్తి, బొమ్మ రాజు, నేరెళ్ల రాజు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బైరి రాజు, పల్లె రాజయ్య, నేరెళ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

బహుజన విప్లవ వీరుడు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలు వరికోల్ గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం కేక్‌కట్ చేసి స్వీట్లుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోశాల అశోక్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పోశాల రమేష్, పోశాల సమ్మయ్య గౌడ్, హరీష్ గౌడ్, మొండయ్య గౌడ్, సుదర్శన్ గౌడ్, రాజేందర్ గౌడ్, సదనాథం గౌడ్ పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని బుధరావుపేట గ్రామంలోని గౌడ కులస్తులు సర్వాయి పాపన్న 373వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం గౌడ సంఘం అధ్యక్షులు నారగోని పరమేష్ గౌడ్ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో సర్వాయిపాపన్న పోరాట పటిమను నాయకులు గుర్తించలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 350 ఏళ్ల క్రితమే ఆత్మగౌరవ పోరాటంతో అన్ని కులాలను ఏకం చేశారని అన్నారు.తాళ్లెక్కితే ఎమోస్తది.. కల్లమ్మితే ఎమోస్తది.. కొడితే గోల్కొండను కొట్టాలే రాజుగా రాజ్య పరిపాలన చేయాలే, బహుజన జాతులు ఆత్మ గౌరవంతో బ్రతకాలే అని కత్తిపట్టి యుద్ధం చేసి 21 కోటలు ఆక్రమించుకొని బహుజనులకు రాజ్యకాంక్ష రుచి చూపించిన వీరోచిత పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు.

ఈ కార్యక్రమంలో గౌడసంఘం ఉపాధ్యక్షులు చిర్రా క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి వల్లపుదాసు తిరుపతి, కోశాధికారి మోడెం ఎల్లా, కారోబర్ మమునురి మహేష్, కమిటీ మెంబర్స్ సుదగాని మురళి, బండి రాజు, బత్తిని కష్ణ, సోమగాని నరసయ్య, బత్తిని కేశవులు, గొల్లపల్లి వెంకన్న, గౌడసంఘం కులస్తులు బత్తిని శ్రీనివాస్,గిరగాని నరసయ్య, బొమ్మగాని రాములు, దేశ గాని సతీష్, ఆకులరామచంద్రు, నారగోని యాదగిరి, పల్స సతీష్, చిర్రా కుమారస్వామి, ఎరుకొండ సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : తెలంగాణ బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు సర్వాయి పాపన్న సమాజం గర్వించదగిన యోధుడని సర్దార్ సర్వాయి పాపాన్న అని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం సర్వాయి పాపాన్న జయంతి వేడుకల్లో పాకాలరోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు సమాజంలోని పీడుత వర్గం విముక్తి కోసం మొగిలాయిల ధౌర్జన్యాలను ఎదిరింన వీరుడు సర్వాయి పాపాన్న అని కొనియాడారు.తెలంగాణ ప్రభుత్వం సర్వాయి పాపాన్న జయంతిని అధికారి కంగా నిర్వహించడం గర్వకారణమన్నారు. పట్టణంలో రూ.కోటి నిధులతో గౌడ సంఘం కమ్యూనిటి హాల్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. మరో రూ.50లక్షలను అదనంగా కేటాస్తానన్నారు. గౌడ కులస్తులకు సంక్షేమ పథకాలలో ప్రాధన్యని స్తామని హామీనిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, గౌడ సంఘం పట్టణాధ్యక్షులు గిరిగాని సాంబయ్య, చుక్క అనిల్, కుమార్, పుల్లూరి స్వామి, గిరిధర్, తాళ్లపెల్లి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : తెలంగాణ ప్రాంతంలో 353 సంవత్సరాల క్రితమే బహుజన రాజ్యానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బాటలు వేశారని బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద శ్యామ్ అన్నారు. శుక్రవారం కాశిబుగ్గ జంక్షన్ లో బీఎస్పీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జన్ను అనిల్ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు మంద శ్యామ్ మాట్లాడుతు భూస్వా ముల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పాపన్న గౌడ్ సబ్బండ కులాలను ఏకం చేసి రా జ్యాధికారాన్ని చేపట్టి సంపదను సమానంగా పంపిణీ చేశారని గుర్తుచేశారు. పాపన్న స్ఫూర్తితో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలు, అగ్రవర్ణాల లోని పేదలు బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికార సాధనకు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఆధిపత్య వర్గాల చేతిలో ఉన్న పార్టీల్లో చేరి అవమానాలకు, వివ క్షకు గురికాకుండా మన ఓట్లు మనమే వేసుకుని ఆత్మగౌరవంతో బ్రతకాలి అన్నా రు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాసాని రమేష్, ఎస్ ఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు మనోజ్, జిల్లా కార్యదర్శి బుర్రి సాగర్, తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి పుష్పిత లయ, నాయకులు శ్రీకాంత్, వినోద్, సజన్, యాకూబ్, అనిల్, నవీన్, పాషా, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : భూస్వాములను, దోపిడి దారులను అంతమొందించి దొరల పాలనకు చెమర గీతంపాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా సర్పంచ్‌లఫోరం నాయకులు మచ్చిగ యాదగిరి గౌడ్ కొనియాడారు. శుక్రవారంమండలకేంద్రంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా పాక్స్‌చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. కేక్‌కట్ చేసి స్వీట్లు,పండ్లు అందరికీ పంపిణీ చేసారు. బహుజనులందరూ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాధి కారాన్ని సాధించేందుకు అందరూ ఐక్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐప్రసాద్,పొగాకులసంతోష్, రాజు, బూర కిషోర్,పడాల భాస్కర్, బయగాని రాజేందర్, ముత్యాల వీరాస్వామి, సమ్మయ్య, పొగాకుల రమేష్, మూల ప్రసాద్,గౌని సారంగం, కోడూరి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : నందనం గ్రామంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించిన బిఆర్ఎస్ మండల పార్టీ ప్రదాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్ గౌడ్. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర సురేందర్‌గౌడ్,ఉపాధ్యక్షులు దొనికెన యాదగిరి గౌడ్, మండల సత్యం గౌడ్,గౌడ సంఘం డైరెక్టర్లు తాళ్లపెల్లి అంజయ్య గౌడ్,ముంజ వెంకటేశ్వర్లు గౌడ్,గౌడ సంఘం నాయకులు దొనికెన అశోక్‌గౌడ్, బుర్ర రాజుగౌడ్ పాల్గొన్నారు.

కాజీపేట : సర్దార్ సర్వాయి పాపన్న 373 జయంతి సందర్భంగా కాజీపేట పరిధిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కాజీపేట 62 వ డివిజన్ పరిధిలోని సోమిడి గ్రామంలో గౌడ సంఘం నాయకులు యాదగిరి అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న 373 వ జయంతి ఉత్సవలు ఘనంగా నిర్వహించి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుంచుకష్ణ, పాలడుల శివ,కటాపూర్ రాజు, పిల్లల సుధా కర్, వెనకటేష్, చిర్ర నర్సింగు,బండి కరుణాకర్,రాజు,మోడం రాజేష్, రాంకి,భారత్, సన్నీసుంచు రఘు, అశోక్, ప్రభాకర్,రాజకుమార్, అమ్మయ్య, చిర్ర విజయ పాల్గొన్నారు.

వర్ధన్నపేట నియోజకవర్గంలోని కాజీపేట మండలం గల మడికొండ చౌరస్తాలో బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి కార్యక్రమం బీఎస్పీ వర్ధన్నపేట నియోజకవర్గ కార్యదర్శి వస్కుల ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇన్చార్జి బస్కే నాగరాజు, వర్ధన్నపేట నియోజకవర్గం అధ్యక్షులు చాతల వేణుగోపాల్ హాజరై పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహిళా కన్వీనర్ బోసు రాజేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెపు మల్లికార్జున్,నాయకులు నవీన్, రాజేంద్రప్రసాద్, ఉపేందర్, శ్రీకాంత్, పవన్, ప్రసాద్, రవికుమార్, చంద్రయ్య, శ్రీధర్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.









మహాలక్ష్మీ బాంక్వెట్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ కేం ద్రం హసన్‌పర్తి నల్లగట్టుగుట్ట వ ద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మహాలక్ష్మీ బాంక్వెట్ హాలును వర్ధ న్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను ఇండస్ట్రీ కారిడా ర్‌గా చేసేందుకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలను అందిస్తున్నారన్నారు.ఇండస్ట్రీస్ కారిడార్ ద్వారా నిరుద్యోగ యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగాఉపాధి అవకాశాలు మెండుగా లభి స్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మీ బాం క్వెట్ హాల్ యజమాని సంతప్, కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, ఆత్మ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, పీఏసీ ఎస్ డైరెక్టర్ నేదునూరి కుమారస్వామి, బీఆర్ఎస్ నాయకులు జక్కుల వెంకటేశ్వ ర్లుయాదవ్, వీసం రవీందర్‌రెడ్డి, వెల్గటి రాజిరెడ్డి, దీకొండ భిక్షపతి, కొత్తకొండ సుభాష్‌గౌడ్ పాల్గొన్నారు.

మోకుదెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అంబాల రాంగోపాల్ గౌడ్



నవతెలంగాణ-నెక్కొండ

సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడసంఘంరాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పెద్దకొర్పోలు గ్రామానికి చెందిన అంబాల రాంగోపాల్‌గౌడ్‌ను నియమించినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు నాగయ్య తెలిపారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో నాగయ్య మాట్లాడుతూ గౌడసంఘం అభివృద్ధికి రాంగోపాల్ చేస్తున్న కృషిని గుర్తించి రాష్ట్ర ఉపాధ్య క్షుడిగా బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాంగోపాల్ ను సంఘం నాయకులు కదురు సాంబయ్య, పలుసం పూర్ణచందర్, గడ్డం శ్రీనివాస్, కక్కెర్ల యాకయ్య, పలుసం రాజేందర్, కక్కెర్ల అనిల్ కుమార్, పులి ప్రసాద్, దానికెన మధు, కొయ్యడి శ్రీనివాస్లు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2కే రన్

నవతెలంగాణ-హసన్‌పర్తి

నేను తప్పక ఓటేస్తాను అనే అంశంపై ప్రజలను జాగ్రుతం చేసేందుకు హసన్‌పర్తి పెద్ద చెరువు కట్టపై శనివారం ఉదయం 6 గంటలకు హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, వాకర్స్, ఇతర అసోసియేషన్ సభ్యులు విధిగా డ్రస్ కోడ్‌తో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పాలియేటివ్ కేర్ రోగులకు మెరుగైన చికిత్స అందించాలి

నవతెలంగాణ-మట్టెవాడ

ప్రతీఐదు వేల జనాభాకు ఒక హెల్త్ అండ్ వెల్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆరోగ్య అధికారులు పాలియేటివ్ కేర్ రోగులకు వారి గహాలను సందర్శించి చికిత్సను అందించాలని హన్మకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో హనుమకొండ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ల వైద్యాధికారులకు పాలియేటివ్ కేర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో పాలియేటివ్ కేర్ పైన టెలి మానస్ కార్యక్రమాన్ని ఏ విధంగా నిర్వహించాలని, పొగాకు నియంత్రణ ఆక్ట్ పైన శిక్షణను శిక్షణ కార్యక్రమమును శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ల వైద్యాధికారులు, డిప్యూటీ డెమో ప్రసాద్, ఎన్‌సిడి కోఆర్డినేటర్ భగవాన్ రెడ్డి, సూపర్వైజర్ రామ్ చందర్, ఆఫ్తాల్మిక్ అధికారి రవీందర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కోడింగ్ స్కూల్‌కు ఎంపికైన విద్యార్థినికి సన్మానం



నవతెలంగాణ-పర్వతగిరి

ఇటీవల కోడింగ్ స్కూల్స్ కి జరిగిన ఎంపికలో సీటు సాధించిన పర్వతగిరి మండలం ముంజాలకుంట తండాకు చెందిన పర్వతగిరి సోషల్ వెల్ఫేర్ విద్యార్థిని బానోతు శివరంజని నీ హ్యూమన్ రైట్స్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సత్కరించారు. ఈ సందర్భంగా పర్వతగిరి ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ ఆత్మీయ సత్కార కార్యక్రమంలో బాగంగా పర్వతగిరి మండల నోడల్ ఆఫీసర్ గాయపు లింగారెడ్డి, సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ ఆర్ సమ్మయ్య, పర్వతగిరి సబ్ ఇన్స్పెక్టర్ ఈ. వీరభద్ర రావు, పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎం డి జలీల్, ఏనుగల్ కాంప్లెక్స్ హెచ్ఎంహైమావతి, గోపనపల్లి హెచ్ఎం లింగమూర్తిలు శివరంజనిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ రాబోయే రోజులను కోడింగ్ విద్యచాలా ప్రభావితం చేయగలుగుతుందని పేద కుటుంబ నేపథ్యం నుండి ఆ స్థాయి విద్యను అభ్యసించడం మరియు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఎంపిక పరీక్షలో ఉత్తీర్ణత సాధించి కోడింగ్ స్కూల్ కి ఎంపిక కావడం నిజంగా అభినందనీయమని బానోతు శివరంజని ని అభినందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. విద్యార్థులను ఉద్దేశించి పర్వతగిరి ఎస్సై ఈ. వీరభద్ర రావు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించేందుకు కషి చేయాలని అన్నారు. పేదరికాన్ని జయించాలంటే విద్య ఒక్కటే సరైన ఆయుధం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి హ్యూమన్ రైట్స్ కమిటీ ఇన్చార్జ్ గారే జయరాజ్ కమిటీ సభ్యులు చిన్నపెల్లి రాజు, వంగాల దినేష్, ప్రణీత్, భార్గవ్ తదితరుల పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలందరికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

అర్హులైన నిరుపేదలందరికి డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరి చేయాలని కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారు రహీంను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని పేదలకు పంచాల్సిన ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, చెరువులు, కుంటలను స్థానిక ఎమ్మెల్యే కబ్జా చేస్తూ దోపిడికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. మధ్య తరగతి కుటుంబానికి చెందిన పేదలు పట్టా భూములు కొనుగోలు చేస్తే ఎమ్మెల్యే బినామీల పేరుతో కొనుగోలు చేసి నిలువుదోపిడికి పాల్పడుతుంటే అధికారులు చేసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైన ప్రభుత్వం తక్షణమే స్పందించి అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ భూములను పంచడమే కాకుండా డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరి చేసి ఇండ్లు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్ల పెల్లి కుమారస్వామి, 66వ డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్యాంసుందర్, 66వ డివిజన్ అధ్యక్షులు కుంభార్‌కర్ సాయి కిరణ్, బీజేపీ సీనియర్ నాయకులు దాసరి రాజు, తాళ్ల రమేష్, దాది మధుసూదన్, ఉప్పల సురేందర్, గంట సత్యం, పోతరాజు ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి మారం తిరుపతి యాదవ్, కందుకూరి శ్రీకాంత్, కిసానమోర్చ మండల అధ్యక్షులు కడిపికొండ పట్టాభి రెడ్డి, సంతోష్ రెడ్డి, హసన్ పర్తి మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దొంతి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-పర్వతగిరి

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాసంలో శుక్రవారం ఆయన జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ డిసిపి కెఆర్. నాగరాజు, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు పాల్గొన్నారు.

నెక్కొండ : మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పుట్టినరోజు సందర్భంగా నెక్కొండలో టిపిసిసి సభ్యులు, దోర్నకల్ ఇంచార్జ్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కీ అశోక్ , వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి , నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ ,ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్యా తిరుమల్ ,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్ , మహిపాల్ రెడ్డి , సింగం ప్రశాంత్, దూదిమెట్ల మల్లిక్ ,కాంగ్రెస్కొల్లి సుబ్బారెడ్డి, కొమ్మిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, నరసింహారెడ్డి, ప్రభాకర్ రావు , వార్డు సభ్యుడు పోలిశెట్టి భాను ప్రకాష్ , తోపనపల్లి మాజీ సర్పంచ్ రత్నం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సాధన ద్వారానే మంచి ఫలితాలు

యోగా గురువు విజయ్ ప్రతాప్ మహారాజ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

సాధన ద్వారానేమంచి ఫలితాలు సాధించవచ్చని యోగా గురువు విజయ్ ప్రతాప్ మహరాజ్ గురూజీ విద్యార్థులకు సూచిం చారు. మండల కేంద్రంలోని జి ల్లా పరిషత్ సెకండరి బాలికల పాఠశాలలో ఆర్ట్ఆఫ్ రిలాక్సేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రతాప్ మహారాజ్ గురూజీ సమగ్ర వ్యక్తిత్వ వికాసయోగా శిక్షణ గురించి విద్యార్థులకు వివరించారు. స్వయంగా ఆయన యోగాసనాలు చేసి చూపిస్తూ జీవితంలో వాటి ఉపయోగాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరగడానికి అవసరమైన ఆసనాలు, ప్రాణాయామాలు, ముద్రలు నేర్పించారు. సంగీతంతో సమన్వయం చేయబడిన శరీరంలో అణువు అణువుకు పుష్కలంగా రక్తాన్ని, ప్రాణశక్తిని సరఫరా చేసే నాట్య యోగం, బిలయ యోగం, ఆనందతాండవం, ద్యాన శిక్షణనిచ్చారు. ఒత్తిడి,భయం, ఆందోళన లేకుండా ఆనందంగా ఆహ్లాదంగా విద్యాభ్యాసం సాగాలనికోరారు.

తెలంగాణ టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ ప్రెసిడెం ట్ తిరునగరి నరసింహం మాట్లాడుతూ మనసులో ఆందోళన, మానసిక ఒత్తిళ్ల ఎక్కువైన ఈనాటి ఆధునిక యుగంలో ఆ బాలగోపాలానికి యోగ అవసరం ఎం తో ఉందన్నారు. అటువంటి యోగాన్ని ఈనాటి ప్రాథమిక యువతరానికి "యో గా అంటేనేఎంజాయ్-ఎంజాయ్ చేయాలంటే యోగా అని అనిపించేలాగా నూ తన సజనాత్మక టెక్నిక్‌ల ఆధునిక గురువుగా, ఒక మహారాజుగా వేలాది మందికి అత్యంత ప్రభావంతో యోగ సాధనను ప్రతాప్ మహారాజ్ వేలమంది విద్యార్థులకు నేర్పించడం గురువుగా నాకు చాలా ఆనందాన్ని ఇచ్చిందన్నారు. పది సంవత్సరాలు ఇదేపాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులుగా రాష్ట్ర, జాతీయ స్థాయిలలో హసన్‌పర్తి క్రీడా కీర్తిని ఇనుమడింపజేశారు. విజయ ప్రతాప్ మహారాజ్ ఆసనాలతో కూడిన ఫ్లెక్స్ బ్యానర్స్ కూడా ప్రింట్ చేయించి పాఠశాల ఆవరణలో విద్యార్థులకు కనపడేలాగా శాశ్వతంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.పద్మ, ఇంచార్జి హెచ్ఎం చంద్రకళ, ఉపాధ్యాయులు బోనగిరి రాములు, శ్రీధర్, శ్రీదేవి, ఆశాజ్యోతి, మాలతి, పద్మరాజన్, చేరాలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బీమా నగదు పంపిణీ

నవతెలంగాణ-సంగెం

మండలంలోని కుంటపల్లి గ్రామంలో ఏకశిలా పురుషుల పొదుపు పరస్పర సహాయక సహకార (పరిమిత)సంఘం లోని సభ్యుడిగా ఉన్న రాయగిరి మొగిలయ్య ఇటీవల మతి చెందాడు.అభయనిధి ఇన్సూరెన్స్ తో పాటు క్లైమ్,బోనస్,పొదుపు డబ్బులు కలిపి మొత్తం రూపాయలు 87,691లను సంఘ కార్యాలయంలో శుక్రవారం డబ్బులు మతుడి భార్య లక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చిర్ర మొగిలి,ఉపాధ్యక్షులు కాగితాల జగన్నాథ చారి,డైరెక్టర్లు బొజ్జ సురేష్,చింతాకుల సురేందర్,మెట్టుపల్లి బాబు,గాదే ఇంద్రయ్య,రావుల శ్రీనివాస్,రావుల రమేష్,సంఘగణకుడు కూచన కుమారస్వామి,తదితరులు పాల్గొన్నారు.

బహుజనుల ఆదర్శ నాయకుడు సర్దార్ పాపన్న గౌడ్





వతెలంగాణ-జనగామ కలెక్టరేట్

బహుజనులకు ఆదర్శ నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న అని గోపా వ్యవస్థాపక అధ్యక్షులు కన్న పరుశరాములు గౌడ్, జనగామ జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు గౌడ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్రెముల యాదగిరి గౌడ్ తదితర వక్తలు అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి వేడుకలను శుక్రవారం స్థానిక చౌరస్తాలో గౌడ ప్రొఫెషనల్ అండ్ అఫీషియల్స్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పాపన్న నేటి యువ తరానికి ఆదర్శనీయులన్నారు. ఖిలేషాపూర్ కేంద్రంగా చేసుకొని మొగలాయి అధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన వీరుని జయంతిని స్మరించుకోవడం స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో మన గౌడ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజబోస్ గౌడ్, కోశాధికారి మడిపల్లి ఐలయ్య గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు మాచర్ల ప్రభాకర్ గౌడ్, బైరగోని శ్రీనివాస్ గౌడ్, దూడల రమేష్ గౌడ్, దూడల రాజ సంపత్ గౌడ్, రాంనర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం: నేల పోగుల గ్రామంలో యువజన నాయకుడు అబ్బోని ప్రదీప్ ఆధ్వర్యంలో బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఆంజనేయులు కుల పెద్దమనిషి ఆకుల సాయి సారకొల్ల గౌడ్ ముప్పిడి కుమార్ వచ్చేసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ కుల పెద్ద మనుషులు దూసరి వెంకన్న ఆకుల చిన్న కృష్ణ గైని కృష్ణమూర్తి మచ్చుపాటి వెంకన్న గైని ప్రవీణ్ బెలనుకొండ శీను ఆకుల సత్తయ్య ఆకుల పెద్ద కృష్ణ కోలా అబ్బయ్య అదేవిధంగా గౌడ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

కొడకండ్ల:సర్దార్ సర్వాయి పాపన్న జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలవేసి ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో గౌడ కమిటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఘనంగా ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కొడకండ్ల

పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని మండల పార్టీ కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆమె జన్మదినం వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో జన్మదిన వేడుకలను పాలకుర్తి నియోజకవర్గం లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమ నరసయ్య మైనారిటీ సెల్ జిల్లా నాయకులు హమీద్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బిక్షపతి బీసీ యువజన అధ్యక్షుడు రమేష్ యూత్ అధ్యక్షులు వంశీ నాయకులు పట్టణ అధ్యక్షుడు రవీందర్ నాయకులు మనోహర్ ఉప్పలయ్య యాకూబ్ రవి అంజయ్య వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనర్ బాలికను కొట్టిన వారిని కఠినంగా శిక్షించాలి: పద్మశాలి సంఘం



నవతెలంగాణ-బచ్చన్నపేట

జిల్లా లోని పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన పద్మశాలి కులానికి చెందిన రేగొండ సంగీత తండ్రి పేరు గణేష్ వారి కుమార్తైన మైనర్ బాలికను దొంగతనం అనే నెపంతో అగ్రకులానికి చెందిన వాళ్లు తాళ్లతో కట్టేసి దారుణంగా కొట్టి కళ్ళలో కారం చల్లిన వారిని కఠినంగా శిక్షించాలని బచ్చన్నపేట మండల పద్మశాలి సంఘం పక్షాష నడిమాండ్ చేశారు.లేకపోతే జిల్లా మరియు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుర్రపు బాలరాజు మచ్చ నరేందర్ మంగళపల్లి కృష్ణమూర్తి బేతి కృష్ణమూర్తి పెండెం నాగేష్ గుండా కేశవులు మల్లిపెద్ది సిద్ధి లింగం శ్రీరామ్ శ్రీహరి వేముల వెంకటేశ్వర్లు గణపురం నాగేష్ వేముల సత్యనారాయణ మండల నవీన్ కుడికాల లక్ష్మణ్ సుధాకర్ హర్షణ పెళ్లి చక్రపాణి మచ్చ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మెప్మా రిసోర్స్ పర్సన్స్ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలో మహిళా సంఘాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవడంలో కీలకపాత్ర పోషిస్తున్న ఆర్పీల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తుందని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కోశాధికారి సుంచు విజేందర్ అన్నారు. శుక్రవారం అర్పీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక మున్సిపల్ మేనేజర్ రాములు కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా జనగామ పట్టణంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తీసుకు వస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేసి ప్రజలను చైతన్యం చేయడంలో అర్పీలు కీలకపాత్ర పోషిస్తున్నారని వారు అన్నారు. అనేక రకాల రిపోర్టులను క్షణాల్లో కావాలని సంబంధిత అధికారులు వారిపై ఒత్తిడి చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని సమయపాలన లేకపోవడం వలన రాత్రులు సైతం ఆన్లైన్ వర్కుచేయడం వలన ఒత్తిడికి లోనై అనారోగ్యాల పాలవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అవిశ్రాంతంగా ప్రజలకు సేవలు అందిస్తున్న ఆర్పి లకు కనీస వేతనం నెలకి 26000 రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఐడి కార్డులు డ్రెస్ కోడ్ లు వెంటనే ప్రభుత్వం మంజూరు చేయాలని ఆయన కోరారు. ఆర్పి లపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిగ వ్యవహరిస్తుందని వారు అన్నారు. వారికి సెలవు దినాలు లేక ఆదివారం సైతం పనిలో ఉంటు కుటుంబాలను చూసుకోలేక ఇబ్బందులు పడుతున్నారని కావున వారికి వారాంతపు సెలవులు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పి బోట్ల ప్రశాంతి, ఎదునూరీ వాసవి, బంద్రు వసంత బాల, ఇందిరా, సమత, సుమలత, శాంత, రేణుక, సరిత, సంధ్య, మంజుల పుష్ప తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య కళా సారధి జనగామ శంకర్

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఆట పాట మాటలతో జన చైతన్యం చేస్తున్న కళాసారధి జనగామ శంకర్ అని కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి అన్నారు. శనివారం రాత్రి మండలం కొత్తపల్లి గ్రామంలో కాకతీయ కళాభారతి ఆధ్వర్యంలో శుక్రవారం ఎర్పాటు చేసిన జనగామ శంకర్ పాటల సిడి ఆడియో సిడి ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి స్రవంతి నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బిక్షపతి మాట్లాడుతూ కొత్తపల్లి కళారత్నం శంకర్ కళా సాహిత్య రంగాల్లో చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. జనగామ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్ జనగామ కృషిని అభినందించారు. ఈకార్యక్రమంలో జి.వై.గిరి పౌండేషన్ చైర్మన్ జి.కృష్ణ మాట్లాడుతూ చిరుప్రాయం నుండి కళారంగంలో ప్రవేశించిన శంకర్ సామాజిక రుగ్మతలపై అనేక పాటలు రాసి పుస్తకాలు అచ్చు వేశారన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ జనగామ జిల్లా అధ్యక్షులు పొకల లింగయ్య తెలంగాణ సాంస్కృతిక సారధిగా ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడం విశేషంగా కృషి చేస్తూ ప్రజాప్రతినిధులు,అధికార్ల ప్రశంసలకు పాత్రుడు శంకర్ అని అన్నారు. క్రాంతి కళా బందం డైరెక్టర్ వి.వెంకటాచారి మాట్లాడుతూ శంకర్ కళారంగంలో మరింత స్థాయికి ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు కొలిపాక బాలయ్య, కడకంచి పాపయ్య, దాసరి మల్లేష్, పన్నింటి రత్నం, తుంగ రాములు, గట్టగల్ల సంజీవ, జేరిపోతుల పరశు రాములు, నల్ల అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఉజ్వల్ భారత్ ప్రతిజ్ఞలో పాల్గొన్న ఇందిర



నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నెట్ట డి సౌజ ఆధ్వర్యంలో దేశరాజధిని ఢిల్లీలో ఈనెల 17, 18 తేదీల్లో జరిగిన ఉజ్వల్ భారత్ ప్రతిజ్ఞ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బడకె ఇందిరా పాల్గొన్నారు. ఆమె వెంట ఈ కార్యక్రమంలో జనగామ ప్రాంతానికి చెందిన నాయకులు గాజుల రజని, ఉషా రవి, చిట్టబోయిన వెంకటమ్మలతోపాటు వివిధ రాష్ట్రాల మహిళ కాంగ్రెస్ నాయకురాళ్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షురాళ్లు, బ్లాక్ మండలాధ్యక్షులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని గొల్లపల్లి, మాన్ పహాడ్ గ్రామాలకు చెందిన వార్డు మెంబర్ బట్ట వీరమ్మ,బలరాం, సీనియర్ నాయకులు బట్ట పరుశరాములు, బట్ట యాదగిరి,మాన్ పహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీత శేఖర్, సీత లలిత, సందీప్,జోగు వెంకటేష్, జోగు.ఎల్లేష్, గౌరమ్మ,ఉమేష్, గణేష్ రాష్ట్ర గ్రామీణ అభివద్ధి,పంచాయితీ రాజ్,గ్రామీణాభివృద్ధి మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి. దయాకర్ రావు సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, బస్వ మల్లేశ్, సర్పంచ్ వర్రే. మధు, బిఆర్ఎస్ నాయకుడు కోనేటి.నర్సయ్య,మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్,ప్రధాన కార్యదర్శి చింత రవి,మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, సీనియర్ నాయకులు ఏల సోమ సుందర్, బట్ట యాదగిరి,గొడిశాల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

కడియంను కలిసిన రాజవరం గౌడ సంఘం నాయకులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని చిల్పూర్ మండలం రాజవరం గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు సీనియర్ నాయకులు, కో ఆర్డినేటర్ మారేపల్లి శ్యాం కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం కమ్యూనిటీ భవనం, ఎల్లమ్మ గుడికి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరగా, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సానుకూలంగా స్పందించారని, ప్రభుత్వ నిధులు, లేదా తమ స్వంత నిధులతో త్వరలోనే పనులు జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారని గౌడ సంఘం నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో బైరగోని ఎల్లయ్య, రంగు రవి, రత్నాకర్, కోటి రమేష్, శ్రీకాంత్, బుచ్చయ్య, నర్సయ్య, శంకర్, శ్రీను, సాయి, తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నడికూడ

పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరయ్యారు. అనంతరం జర్నలిస్టుల సమస్యలపై స్పందించి నడికుడ మండల జర్నలిస్టులతో మాట్లాడారు. అనంతరం జర్నలిస్టుల ఇళ్ల స్థలాన్ని పరిశీలించి జర్నలిస్టులకు అండగా ఉంటానని త్వరలోనే ఇంటి స్థలాల పట్టాలు జర్నలిస్టులకు అందజేస్తానని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. అనంతరం మండల తహసిల్దార్ నాగరాజు, ఆర్ ఐ హేమానాయక్ లకు జర్నలిస్టుల ఇళ్ల స్థలాన్ని గుర్తించి త్వరగా నివేదిక పంపించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారి చేశారు. అనంతరం నడికూడ జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురు చేరిక



నవతెలంగాణ-నర్సంపేట

నెక్కొండ మండలం సూరిపెల్లి గ్రామానికి చెందిన పలువురు వార్డు సభ్యులు, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే ఆహానిస్తున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీలోకి చేరిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించి కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గాదె భద్రయ్య, మాజీ ఎంపీపీ జక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.

59 జీఓ కింద ఇండ్లు నిర్మించుకున్న వారు వాయిదాలలో నగదు చెల్లించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

125 గజాల పైగా ఇంటి స్థలము ఉన్న ప్రతి ఒక్కరూ 59 ప్రభుత్వ నియమ నిబంధనలు క్రింద 3 వాయుధాలలో నగదు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చునని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. జిల్లా కేంద్రంలోని కాకతీయ కాలనీలోని సిగ్నల్ కాలనీ లో 59 ప్రభుత్వ ఉత్తర్వుల క్రింద గుర్తించిన స్థలాలలో ఇండ్లు నిర్మించుకున్న నివాసితులతో నేరుగా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఇండ్ల యజమానులైన యకయ్యతో కలెక్టర్ మాట్లాడుతూ 125 గజాలకు పైగా ఉన్న వారికి ముందుగానే నోటీస్ లు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం 3 దఫాలుగా నగదు జమ చేసుకునేలా అంగీకారం తెలిపిందున ఇది చక్కని అవకాశంగా భావించాలన్నారు. జాప్యం చేయడం సరికాదన్నారు. ఎక్కువ మొత్తంలో చెల్లించాల్సిన వారిని ముందుగా నగదు చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. 59 ప్రభుత్వ ఉత్తర్వుల క్రింద ప్రభుత్వ స్థలాలలో ఇండ్లు నిర్మించుకున్న నివాసితులు క్రమబద్దీకరణ కొరకు 3దఫాలుగా చెల్లింపులకై ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అలివేలు, జిల్లా భూరికార్డుల సర్వే అధికారి నరసింహ మూర్తి, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, సర్వేయర్ సంజీవ, 59 జి.ఓ. సెక్షన్ అధికారి మురళీకష్ణ తదితరులు పాల్గొన్నారు.

హరితహారంలో మొక్కలు నాటిన విద్యార్థులు

నవతెలంగాణ-నర్సంపేట

మండలంలోని మహేశ్వరం గ్రామంలోని శివాని పబ్లిక్ స్కూల్ (అండల్ టేకోవర్) గీతాంజలి (గ్రూప్ ఆఫ్ స్కూల్స్)లో హరితహారం నిర్వహించారు. శుక్రవారం పాఠశాల డైరెక్టర్ డాక్టర్ కంభంపాటి ప్రతాప్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణంలో విద్యార్థులచే 200 మొక్కలు నాటారు. ముఖ్య అతిథిగా శివాని పబ్లిక్ స్కూల్ వ్యవస్థాపకులు మోతె సమ్మిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై మొక్కలు పెంచడం ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థుల్లో పచ్చదనం, పరిశుభ్రత అవశ్యకతపై అవగాహన కలుగుతుందన్నారు. డైరెక్టర్ డా.కంభంపాటి ప్రతాప్ మాట్లాడుతు విద్యార్థులు వారి తమ పుట్టిన రోజున తప్పకుండా ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మొలుగూరి సురేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

రేపు కాశిబుగ్గలో పోచమ్మ బోనాలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

శ్రావణమాసం సందర్భంగా కాశిబుగ్గలో పోచమ్మ బోనాల జాతర రేపు (ఆదివారం) ప్రారంభం అవుతుందని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. కుమ్మరి పూజారుల నైవేద్యంతో తొలి బోనం సమర్పించడానికి అందరూ రావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ స్థల దాత చింత కష్ణ, గౌరవ అధ్యక్షుడు ఓని భాస్కర్, ఓరుగంటి రాజేందర్, వేణుగోపాల్, కుమార్ శ్రీనివాస్, కుమారస్వామి, నీలం శ్రీనివాస్, నరేందర్, సుధాకర్, పద్మ గంగాధర్, హరికుమార్, మధు పాల్గొన్నారు.

కిటకిటలాడిన భద్రకాళి ఆలయం

నవతెలంగాణ-మట్టెవాడ

శ్రావణ శుక్రవారం సందర్భంగా భద్రకాళి దేవాలయం భక్తుల తాకిడితో కిటకిట లాడింది అధిక శ్రావణమాసం ముగిసిన పిమ్మట నిజస్ శ్రావణ మాసంలో మొట్టమొదటి శుక్రవారం సందర్భంగా ఓరుగల్లు ఇలవేల్పు భద్రకాళి ఆలయాన్ని సందర్శకులు భారీ సంఖ్యలో దర్శించుకున్నారు ఉదయం నుండి క్యూలైన్లు కిటకిట లాడాయి. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ కార్యనిర్వహణ అధికారి శేషభారతి అన్ని వసతులను సమకూర్చారు.

ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలో 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ అవార్డు గ్రహీతలుగా బహుమతులు పొందిన పసరుగొండ గ్రామ సర్పంచ్ మేడిపల్లి సాంబయ్య, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీనివాసులను ఎంపీపీ కాగితాల శంకర్ శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పున్నం సంపత్, మండల దళిత బంధు చైర్మన్ గరిగే కష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

బోరు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఖానాపురం

ఖానాపురం మండల కేంద్రంలోని 8వ వార్డులోని ప్రజల నీటి ఎద్దడితో ఇబ్బంది పడుతున్నారని సమాచారం అందుకున్న ఎంపీపీ ప్రజల సౌకర్యార్థం ఎమ్మెల్యే సీడీఫ్ నిధుల నుండి మంజూరైన బోర్ పనులను శుక్రవారం ఎంపీపీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, ఉపసర్పంచ్ మేడిద కుమార్,పార్టీ నాయకులు డెంకన వెంకటేశ్వర్లు,దల్వాయి రాము తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ-సంగెం

రైతులకు అండగా ఎల్లప్పుడూ బిఆర్ఎస్ ప్రభుత్వం నిలిచిందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు గాను వెంకటాపురం గ్రామంలో 142 మంది రైతులకు,రూ.14 లక్షల 37 వేల విలువైన నష్టపరిహారం చెక్కులు జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో ఆనాటి పాలకులు తెలంగాణలో వ్యవసాయాన్ని చిన్నచూపు చూశారని, రైతుల బాధలను అవహేళన చేశారని అన్నారు.అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెక్కులు అందచేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు.ఒక్క సంగెం మండలంలో 7187.31 ఎకరాల పంట నష్టం వాటిల్లిందని అందుకు ప్రభుత్వం ఏడు కోట్ల 19 లక్షలు పంట నష్టపరిహారం అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జె డి ఏ ఉషా దయాల్,ఏఓ యాకయ్యరెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి జడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి,స్థానిక సర్పంచ్ ఉమాదేవి గోవర్ధన్,యంపిటిసి ప్రచూర్ణ భాస్కర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి,ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరు లు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేసిన సందర్భంగా,ది విశాల సహకార సంఘం అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో, రైతులు పాలకవర్గం రైతు రుణమాఫీ చేసినందుకు పాలభిషేకం చేయడం జరిగింది. అనంతరం సొసైటీ చైర్మన్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, కెసిఆర్ అన్న విధంగానే లక్ష రూపాయల రుణమాఫీ చేయడం అభినందనీయమన్నారు. ఇచ్చిన మాట కట్టుబడి కేసీఆర్ రుణమాఫీ చేయడంతో పాటు 24 గంటల ఉచిత కరెంటు, ఎకరాకు పదివేల రూపాయల రైతుబంధు, ప్రమాదవశాత్తు రైతు చనిపోతే, వారం రోజుల్లోగా ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సూరయ్య, రాజిరెడ్డి, శ్రీనివాస్, పోచయ్య సంపత్ ,ఓదేలు, సంతోష్, రమేష్ , రైతులు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన డిడి

నవతెలంగాణ-గార్ల

గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థుల లకు అందిస్తున్న ఉచిత విద్య, అన్ని రకాల సౌకర్యాలను సద్వినియోగం చేసుకోని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని టిడబ్ల్యూ డిడి మంకిడి.ఎర్రయ్య అన్నారు.మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల,వసతి గృహాన్ని శుక్రవారం ఆకస్మిక కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతప్తి వ్యక్తం చేశారు.వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న వసతులు గురించి ఆరా తీశారు. హెల్త్ గదిని సందర్శించి మెడికల్ రికార్డు లను పరిశీలించి ఏ ఎన్ యంకు పలు సూచనలు చేశారు.వసతి గృహంలో నెలకొన్న సమస్యలపై హెచ్ యం డి.కోటేశ్వరి ని అడిగి తెలుసుకున్నారు.వర్షా కాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థుల పట్ల తగిన జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు.పాఠశాలలో మరింత మెరుగ్గా పది ఫలితాలు వచ్చే విధంగా, విద్యార్థులు హజరు శాతం పెంచే విధంగా ఉపాధ్యాయ సిబ్బంది కషి చేయాలని సూచించారు.

అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి తెలంగాణకు హరితహారం, గహలక్ష్మి , ఇంటి పట్టాల పంపిణీ, జీఓ 59, నోటరి భూముల క్రమబద్ధీకరణ, బీసి, మైనారిటీ లకు లక్ష ఆర్థిక సహాయం, గొర్రెల పంపిణీ, కారుణ్య నియామకాలు వంటి పలు అంశాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు.ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య జిల్లాకలెక్టరేట్ వీడియో సమావేశహాలు నుండి పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య జిల్లా అధికారులతో సమీక్షించారు. స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 26న కోటిమొక్కలు నాటేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, మన జిల్లాకు కేటాయించిన 25లక్షల 95 వేల 150 లక్ష్యం కాగా ఇప్పటివరకు మిగిలి ఉన్న మొక్కలను నాటేందుకు స్థలాలు గుర్తింపు, గుంతల తవ్వకం చేపట్టాలని అన్నారు. ఆసరా పెన్షన్లను గతంలో తీసుకున్న లిస్ట్ ననుసరించి ప్రస్తుతం డెత్ సర్టిఫికెట్స్ ఎన్ని ఉన్నాయని దాన్నిబట్టిపరిశీలించి రిపోర్ట్ సమర్పించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో సంపద వనాల లక్ష్యాలు, తెలంగాణకు హరితహారం లక్ష్యాలను ఆగస్టు 26నాటికి 3లక్షల మొక్కలు నాటే ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. గొర్రెల పంపిణీలో భాగంగా మొత్తం 364కి ఇప్పటి వరకు 153 గ్రౌండింగ్ చేయనైనదని, ఉన్న యూనిట్స్ 211 ను ప్రతి వారానికి 48 చొప్పున గ్రౌండింగ్ చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకుని పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు.

బీసి కులవృత్తుల ఆర్థిక స హాయం సంబంధించి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మైనారిటీలకు ఆర్థిక సహాయం సంబంధించి మన జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం లబ్దిదారుల ఎంపిక చేసి సహాయం అందించాలని కలెక్టర్ సూచించారు. గహలక్ష్మి పథకం క్రింద వచ్చిన దరఖాస్తుల క్షేత్రస్థాయి ధృవీకరణ నిర్దేశితసమయంలోపూర్తిచేయాలని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులను ఎంపిక చేసి లబ్ధిదారుల జాబితా తయారు చేసి ఆమోదం తీసుకొని మంజూరు చేయాలని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీవత్స లోకల్ బాడీస్ అశ్విని తానాజీ వాకడే , డిఆర్డిఏ పిడి సంపత్‌రావు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గిరిజన సంస్కృతికి నిదర్శనం తీజ్ పండుగ

సీపీఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుర్ణపు సోమయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

గిరిజన సంస్కృతి సాంప్రదాయాలే ఆదిమ సంస్కృతి సాంప్రదాయాలని సిపిఎం పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుర్ణపు సోమయ్య పేర్కొన్నారు గురువారం పట్టణంలో నిరుపేద గిరిజనలు ఇళ్ల స్థలాలు సాధించుకొని గిరిజనుల ఆరాధ్య పర్వదినం తీజ్ పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ మహబూబాబాద్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య ప్రసంగిస్తూలి భారతదేశంలో నిజమైన దేశభక్తులు గిరిజనులేనని మొదటి స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారిపై మొదట తిరుగుబాటు చేసింది గిరిజనులేనని గిరిజన సంస్కృతి సాంప్రదాయాలే ఆదిమ సంస్కృతి సాంప్రదాయాలు అన్నారు. పుల్లరి పన్ను విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. అటవీ ప్రాంతంలో నివసించే గిరిజనులు నేడు మైదాన ప్రాంత గిరిజనులుగా జీవిస్తున్నారన్నారు. తెలంగాణలో గొండులు కొల్లంబులు తో పాటు 33 ఆదివాసి గిరిజన తెగలు ఉన్నాయని తెలిపారు. పూడు వ్యవసాయం వీళ్ళ జీవనాధారం అని తెలిపినారు. అనంతరం గిరిజన మహిళలు బాలికలు తీజ్ ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కుర్ర మహేష్



సమ్మెట రాజమౌళి, సిపిఎం పార్టీ పట్టణ కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు చీపిరి యాకయ్య పట్టణ కమిటీ సభ్యులు తోట శ్రీనివాస్ యమగాని వెంకన్న కుమ్మరి కుంట్ల నాగన్న గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు బానోతు వెంకన్న మాలోత్ కిషన్ తక్కలపల్లి శ్రీనివాస్ విటల్ విజయలక్ష్మి అనూష ఇందిరా రోజా సరోజ ప్రియాంక వినోద, రాజేశ్వరి, వెంకటాద్రి, జానీ, అర్జున్, కిషన్, తదితరులు పాల్గొని తీజ్ ఉత్సవాలలో నిర్వహించారు.

10 క్వింటాళ్ల బెల్లం, పట్టికను స్వాధీనం : ఎస్ఐ

నవతెలంగాణ-నెల్లికుదురు

నిబంధనల విరుద్ధంగా అతిక్రమించి బెల్లం అమ్మిన కొన్న వారిపై చట్టమైన కఠిన చర్యలు ఉంటాయని నెల్లికుదురు ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్ అన్నారు మండలంలోని జామ తండా పరిధిలో నిమ్మ తండా లోని గుగులోతు నరేష్ ఇంటిలో నిల్వ ఉన్న 20 బ్యాగుల నల్ల బెల్లం ఒక బ్యాగు పట్టిక సుమారు లక్ష రూపాయల విలువగల పది క్వింటాళ్ల నల్లబెల్లమును పట్టుకునే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తండాలో నల్ల బెల్లం ఒక గదిలో దాచి ఉండడంతో పక్క సమాచారంతో పట్టుకున్నామని అన్నారు ఆ గదిలో 20 బ్యాగుల నల్ల బెల్లం అయినా సుమారు 10 క్వింటాల బెల్లం ఒక సంచి పట్టికను పట్టుకున్నామని అన్నారు. గ్రామాలలో గుడుంబా తయారీకి నల్ల బెల్లం పట్టికను తీసుకువచ్చి సహకరించిన వ్యక్తులకు వ్యాపారం చేస్తున్న వారిని సహించేది లేదని అన్నారు గ్రామాలలో గుడుంబా తాగి ప్రజలు అనారోగ్య భారీ పడుతున్నారని మరియు మత్తు సేవించడం వల్ల తనకు తెలియకుండా చెడు పనులు జరుగుతున్నాయని అన్నారు.

అందుకని ప్రజలు గుడుంబాకు అలవాటు పడవద్దు అని అన్నారు అక్రమ వ్యాపారం చేసేవారికి కూడా సహకరించవద్దని తెలిపారు నిబంధనలకు విరుద్ధంగా నడిచినట్లైతే ఎంతటి వారికైనా శిక్ష తప్పదని అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యాకస్వామి రఘుమోహన్ తదితరులు ఉన్నారు.

యువకుల రక్తదానం

నవతెలంగాణ-ఖానాపురం

నర్సంపేట మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పుట్టినరోజు సందర్భంగా అభిమానులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. బుధరావుపేట గ్రామానికి చెందిన యూత్ నాయకులు మోడం ఎల్ల గౌడ్ 18 సార్లు రక్తదానం చేసి మాధవరెడ్డి పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. నారగాని శ్రీనాథ్, నాజీ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు మోహన్ నాలుగో సారి రక్తదానం చేశారు. అనంతరం మండలంలోని నాయకులు మాధవరెడ్డి స్వగృహంలో పుష్పగుచ్చం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

పశువుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తప్పనిసరి

నవతెలంగాణ-పర్వతగిరి

పశువులలో సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు పాడి రైతులు తప్పనిసరి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా.ప్రకాష్ తెలిపారు.మండలం లోని వడ్లకొండ లో శుక్రవారం పశుసంవర్ధక శాఖ మరియు పశుగణాభివద్ధి సంస్థ వారి అధ్వర్యంలో పశువులకు ఉచిత గాలి కుంటు టీకాలు మరియు గర్భకోశ వ్యాధి నిర్ధారణ, చూడి పరీక్షలు, నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అమడగని రాజు యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారి డాక్టర్ వి. నరేష్, స్థానిక ప్రజాప్రతినిధులు సిబ్బంది అమరావతి, గోపాల మిత్ర లు రఘువీర్ (సూపర్వైజర్), వెంకన్న, ఉపేందర్, కుమార్, లక్ష్మణ్, పాడి రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు వంగాల ఎల్లయ్యకు సన్మానం

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని ప్రాథమిక పాఠశాల కమ్మరిపేట్ హెచ్ఎంసోమన్న అధ్యక్షతన ఆ పాఠశాలలో హెచ్ఎంగా పనిచేసి బదిలీపై వెళ్లిన వంగాల ఎల్లయ్య ను విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది శుక్రవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, యువజన నాయకులు ఎల్లయ్య సేవలను కొనియాడుతూ సన్మానించారు. కార్యక్రమంలో మండల టిఎస్ పిఆర్టీయూ అధ్యక్షులు వి రవీందర్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు భా ను ప్రసాద్‌రెడ్డి, టిపిటిఎఫ్ అధ్యక్షులు గంటె సదయ్య, ఉపాధ్యాయులు నట్టె మహేశ్వర్, వంశీధర్, సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్, అంగన్వాడి సిబ్బంది, గ్రామ యువకులు ప్రవీణ్, విద్యార్థులు, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన సదస్సు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలం ఆరెపల్లి గ్రామంలో ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ వారి సహకారంతో, కేశవపూర్ రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో ఉత్తమ పత్తి యాజమాన్య పథకం లో భాగంగా, అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఫీల్డ్ కోర్డినేటర్ వంగ రఘు మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితి రైతులు చేస్తున్న పనులను తెలుసుకుంటూ, బెట్ట పరిస్థితుల్లో సాలు విడిచి సాలు పద్ధతిలో, నీటి తడులు అందించుకోవాలని, 45 రోజుల వరకు ఎలాంటి పురుగు మందులు పిచికారి చేయరాదని తెలిపారు.60 రోజుల లోపు కాండానికి బొట్టు పెట్టే పద్ధతిని ఆచరించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సిబ్బంది మౌనిక ,గ్రామ సర్పంచ్ బూర్గుల రామారావు,నాగరాజు,తిరుమలరావు, శ్రీనివాస్, లింగారావు, చిరంజీవి, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎంపీపీ



నవతెలంగాణ-పెద్దవంగర

ప్రభుత్వ పాఠశాలల్లోనే కార్పొరేట్‌కు దీటుగా నాణ్యమైన విద్య అందుతుం దని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కా న్వాయిగూ డెం ప్రాథమిక పాఠశాలను ఎంపీపీ, గ్రామ సర్పంచ్ మద్దెల కరుణ ఆంజనేయులుతో కలిసి తనిఖీ చేసి, పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం సర్కారు పాఠశాలలను బలోపేతం చేసింద న్నారు. మన ఊరు-మనబడి కార్యక్రమంద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయా లను కల్పించి, విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తుందని చెప్పారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ప్రధానోపాధ్యా యుడికి సూచించారు. పాఠశాలలో 13 లక్షలతో నిర్మిస్తున్న తరగతి గదుల నిర్మాణ పనులను ఆమె పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాసాని కు మార్, గ్రామ యూత్ అధ్యక్షుడు బొమ్మెర హరీష్, వార్డు సభ్యులు ఏడెల్లి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణలో యూటిఎఫ్ పాత్ర కీలకం



నవతెలంగాణ-గార్ల

ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ పోరాటాలలో టిఎస్ యూటిఎఫ్ పెద్దన్న పాత్ర పోషిస్తుందని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె.యాకూబ్ అన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో శుక్రవారం యూటిఎఫ్ అధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వం బదిలీలు, ప్రమోషన్ లు చేపట్టాలని, పెండింగ్ లో ఉన్న డిఏ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సి నియమించి,ఐఆర్ ప్రకటించాలని, సిపిఎస్‌ను తక్షణమే రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో పారిశుధ్య కార్మికుల ను నియమించే వరకు యూ టి ఎఫ్ అవిశ్రాంతంగా పోరాటాలు చేస్తుందని స్పష్టం చేశారు. ఉపాధ్యాయరంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తున్న యూటిఫ్ లో సభ్యులుగా చేరి సంఘం బలోపేతానికి చేయూత నివ్వాలని కోరారు.మండలంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, ముల్కనూరు లోని జడ్పీ హెచ్ఎస్, సీతంపేట ఏజిహెచ్ఎస్, గార్లలో కేజీబీవీ తదితర పాఠశాలలలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం లో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.భద్రు, మండల అధ్యక్షులు యం. సుందర్ కుమార్, ప్రధాన కార్యదర్శి వి భాస్కరరావు, నాయకులు షరీఫ్, మురళీ, సుబ్బారావు, సుశీల, స్వర్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు. భాగంగా జడ్.పి.హెచ్.ఎస్ గార్ల జడ్పీహెచ్ఎస్ గార్ల గర్ల్స్ జెడ్ పి హెచ్ ఎస్ ముల్కనూరు జడ్పిహెచ్ఎస్ సీతంపేట ఏ జి హెచ్ ఎస్ గార్ల కేజీబీవీ కార్ల మొదలైన పాఠశాలలు పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

రూ.25 వేల విరాళం

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని నెహ్రూ సెంటర్ లో మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ విగ్రహ పునర్నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, నేషనల్ మెడికల్ షాప్ యజమాని బానోత్ హతిరాం నాయక్ రూ.25 వేలు విరాళంగా శుక్రవారం విగ్రహ పునర్నిర్మాణ భూమి పూజ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు అందించారు.నెహ్రూ విగ్రహ పునర్నిర్మాణానికి విరాళం అందించిన హతిరాంను కాంగ్రెస్ నాయకులు శాలువాతో సత్కరించారు. భూమి పూజ కార్యక్రమంలో జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీ బాయి, ఎంపిటీసి మాళోత్ వెంకట్‌లాల్, నాయకులు జి.వెంకటరెడ్డి, జెన్న య్య, టి.కృష్ణగౌడ్, బి. నాగేశ్వరావు, షంషాద్ బేగం, కుమార్‌గౌడ్,వివిధ రాజకీయ పార్టీల నాయకులు కె.శ్రీనివాస్, జి.సక్రు,కె.ఈశ్వర్ లింగం, కష్ణరెడ్డి,జి.మురళి తారక్ ఉన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు : రెడ్యా

నవతెలంగాణ-చిన్నగూడూరు

బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి చేరుతున్నారని అని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే నివాసంలో మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల పలు కుటుంబాలు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ధారసింగ్, చెన్నయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరారు. సతీష్, వెంకటేశ్వర చారి, దేవేందర్, వెంకన్న, లాలయ్య తదితరులకు ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మూడోసారి కూడా బీఆర్ఎస్ అధికారంలోకి రావడానికి బీఆర్ఎస్ శ్రేణులు మరింత కషి చేయాలని కోరారు.

మాజీ వైస్ చైర్‌పర్సన్ అంతిమ యాత్రలో పెద్ది



నవతెలంగాణ-నర్సంపేట

మాజీ మున్సిపల్ వైఎస్ చైర్‌పర్సన్ మునిగా పద్మ అంతిమ యాత్ర ఘనంగా సాగింది.ఈ నెల 12న అమెరికాలో గుండెపోటుతో మృతి చెందిన పద్మ భౌతికాయం శుక్రవారం పట్టణంలోని సర్వాపురం ఆమె ఇంటికి చేరింది.ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్, పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు, ఏసీపీ తిరుమల్, సీఐ రవికుమార్ తదితరులు పద్మ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. పద్మ భర్త మున్సిపల్ వైఎస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి, ముగ్గురు కూతురులను, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం సాగిన అంతిమ యాత్రకు వివిధ మండలాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, లెక్కల విద్యాసాగర్ రెడ్డి, పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్, దార్లరమాదేవి, పలువురు కౌన్సిలర్‌లు, ఎంపీపీ, జెడ్పీటీసీలు, ఎంపీటీసీ, పీఏసీఎస్ చైర్మన్‌లు సర్పంచ్‌లు హాజరైయ్యారు.

కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే లైసెన్స్ ప్రోగ్రాంపై అవగాహన ర్యాలీ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వేలెన్సు ఎలెసిడిఎస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కాకతీయ యునివర్సిటి చౌరస్తా నుండి లష్కర్ సింగారం పట్టణ ఆరోగ్యకేంద్రం వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీ, సమావేశానికి బుల్లితెర జబర్దస్త్ ఫేమ్ వెంకీ ముఖ్య అతిథిగా విచ్చేసి డీఎంహెచ్‌వో బి.సాంబశివరావుతో కలిసి జెండాఊపి ప్రారంభించారు. అనంతరం లష్కర్ సింగారం పట్టణ ఆరోగ్యకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి.మదన్‌మోహన్, ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాశ్రీ, లష్కర్ సింగారం పట్టణ ఆరోగ్యకేంద్రం వైద్య అధికారి డాక్టర్ సౌజన్య, శాయంపేట, పోచమ్మకుంట, పెద్దమ్మగడ్డ, బోడగుట్ట, సోమిడి పట్టణ ఆరోగ్యకేంద్రాల వైద్య అధికారులు, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ కె ప్రసాద్ , డిహెచ్ఈఓ సందేల శ్రీనివాస్, డిపిఎంఓలు సతీశ్ రెడ్డి, కొమురయ్య, రవీందర్, గోపాలరెడ్డి, ప్రభాకర్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, రమేశ్, సూపర్ వైసర్ బాబు, భద్రయ్య, ఆశా కార్యకర్త లు, తదితరులు పాల్గొన్నారు.

భజన మండలి సభ్యుల నగర సంకీర్తన

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాకలో శ్రావణమాస మొదటి శుక్రవారం పురస్కరించుకొని శ్రీ రామాంజనేయ భజన మండలి సభ్యులు గ్రామాల్లోని ప్రధాన వీధులలో నగర సంకీర్తన చేశారు. ఈ కార్యకమంలో శ్రీ రామదాసు భజన మండలి జిల్లా అధ్యక్షులు మాందాడి రాజు, మాచర్ల వెంకటేష్, తడుక సదానందం, రవి, వైద్యుల ప్రభాకర్‌రెడ్డి, కూనూరు రాజు, శ్రీధర్, మహేందర్, రామ్ రెడ్డి, కుమారస్వామి, సాంబరెడ్డి, మల్లయ్య, శంకర్, రమేష్ పాల్గొన్నారు.

గండ్ర దంపతుల హయాంలోనే అభివృద్ధి

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్రజ్యోతి హయాంలోనే భూపాలపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకొడపాకలో శుక్రవారం గడపగడపకు సంక్షేమ ఫలాల సర్వే కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ఎంపీపీ ఇంటింటి సర్వే చేపట్టారు.

జేఎల్ఎంకు ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన జూనియర్ లైన్మెన్ తడక రాజు ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభం నుండి పడి గాయపడగా శస్త్ర చికిత్స జరిపించుకున్నాడు. శుక్రవారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి సందర్శించి అతడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, ఎంపీటీసీలు మాచర్ల మంగమ్మ రవి, వావిలాల వేణుగోపాల ప్రసాద్, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ రేణిగుంట్ల సదయ్య, పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ మంద మల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే గృహలక్ష్మి ఎత్తుగడ



నవతెలంగాణ-శాయంపేట

రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దష్టిలో పెట్టుకొని సీఎం కేసీఆర్ ప్రజల నుండి ఓట్లను కొల్లగొట్టడానికి, రాజకీయ లబ్ధి పొందడానికి గృహలక్ష్మి పథకం పేరిట కొత్త ఎత్తుగడ వేసారనికాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలోకాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చిందని,వాటిని డబ్బా ఇండ్లతో పోల్చి అవహేళన చేసిన సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చి 9ఏళ్లు పూర్తయినా మండలంలో ఇల్లు లేని నిరుపేదలకు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించకపోవడం సిగ్గుచేటని అన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసమే పార్టీ మారానని గొప్పలు చెప్పుకునే స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి శాయంపేట మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం శిలాఫలకాలు వేసి నాలుగు సంవత్సరాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం ఎందుకు చేపట్టలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఎండి వలి హైదర్, నాయకులు లడే రాజ్ కుమార్, కుక్కల బిక్షపతి, వీరన్న, పత్తి శీను, శ్రీనివాస్, సుధాకర్, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.